వరుసగా నాలుగో ఏడాది..
"జగనన్న చేదోడు"
రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వరుసగా నాలుగో ఏడాది..
"జగనన్న చేదోడు"
నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ 4 ఏళ్లలో కేవలం ఈ పథకం ద్వారా మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,252.52 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
19-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 260, పేజీలు : 10+4 వెల : 6.50

బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. సమాజానికి బ్యాక్ బోన్ క్లాస్ అని నిండు మనసుతో నమ్మి, మనసా, వాచా, కర్మణా ఆచరిస్తూ రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ల జీవితాల్లో మార్పు రావాలని, వారు మిగతా ప్రపంచంతో పోటీపడి ఎదగాలని వారికి చేదోడునిస్తూ ...

వరుసగా నాలుగో ఏడాది..

"జగనన్న చేదోడు"

రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏటా రూ. 10,000 చొప్పున సాయం.. నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటికే ఒక్కొక్కరికి రూ. 40,000 వరకు ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ 4 ఏళ్లలో కేవలం ఈ పథకం ద్వారా మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,252.52 కోట్లు..



1,80,656 మంది టైలర్లకు ఈ విడత సాయంగా రూ. 180.66 కోట్ల లబ్ధి..



1,04,551 మంది రజకులకు ఈ విడత సాయంగా రూ. 104.55 కోట్ల లబ్ధి..



39,813 మంది నాయీ బ్రాహ్మణులకు ఈ విడత సాయంగా రూ. 39.81 కోట్ల లబ్ధి..

లంచాలకు, వివక్షకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా డిస్ ప్లే చేసి, సోషల్ ఆడిట్ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక..

ప్రతి ఒక్కరికీ అర్హత ఉంటే మిస్ కాకుండా సాయం అందాలని తపన పడుతున్న జగనన్న ప్రభుత్వం..

అర్హులై ఉండి పొరపాటున, ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ జూన్, డిసెంబర్ లలో లబ్ధిని అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

జగనన్న చేదోడు పథకం క్రింద ఇప్పటి వరకు అందించిన లబ్ధి..

| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య | సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 2020-21 | 2,98,122 | 298.12 |
| 2021-22 | 2,99,225 | 299.23 |
| 2022-23 | 3,30,145 | 330.15 |
| 2023-24 | 3,25,020 | 325.02 |
| మొత్తం | | 1,252.52 |

"జగనన్న చేదోడు" కి సంబంధించిన సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

వెనుకబడిన తరగతుల సంక్షేమం - జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

శ్రీ. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

గమనిక: "జగనన్న చేదోడు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 19 అక్టోబర్, 2023 నాడు ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# శిశుమరణాలు తగ్గించేందుకు గట్టి చర్యలు

వాడీలపై అధికారుల, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలన్నారు, పర్యవేక్షణ అనగానే పెత్తనం కాదని,ఆ కేంద్రాల్లో ఎటువంటి అవసరాలు ఉన్నాయో గుర్తించాలన్నారు.ఏయే సదుపాయాలు ఉన్నాయి. కల్పించాల్సిన ఏమిటి అన్న దానిపై గ్రామసచివాలయాల ద్వారా సమాచారం తెప్పించుకోవాలన్నారు. కీలకంగా మంచినీటి అవసరతలపై దృష్టి పెట్టాలన్నారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.వాటిని తనకు నివేదికగా పంపాలన్నారు.పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించే పరికరాలను అంగన్‌వాడీల్లో ఉంచుకోవాలన్నారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్‌మానిటరింగ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖలో పనితీరుపై పర్యవేక్షణ అవసరమన్నారు.పిల్లల్లో, బాలింతలు, చూలింతల్లో, ఇతర గ్రామీణ క్రామిక స్త్రీల్లో విరివిగా ఉండే రక్తహీనత సమస్యను పూర్తిగానిరుయుంత్రించే దిశలో చర్యలుండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం జరగాలన్నారు. సంపూర్ణ పోషణకింద పౌష్టికాహారం పంపిణీప్రక్రియకు సంబంధించి సమగ్రవంతమైన ఎస్‌ఓపీ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు.పెన్సిల్స్ ఎంత పద్ధతిలో పంపిణీ చేస్తున్నామో,సంపూర్ణ పోషణ్ పంపిణీ కూడా అంత సమర్ధవంతంగా చేయాలన్నారు.క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్‌వాడీ సూపర్ వైజర్ల మెరుగైన పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు.కేంద్రాల పనితీరుపై వారికి ఒక అవగాహన ఉండాలన్నారు. పనితీరుపై కచ్చితమైన పర్యవేక్షణ, అక్కడి పిల్లలు ఎలాస్పందిస్తున్నారనే అంశాలపై దృష్టిని పెట్టాలన్నారు. సూపర్‌వైజర్లపైన కూడా పర్యవేక్షణ అవసరమన్నారు.అధికారులు వారి పని విధానం, ప్రగతిపై ఆరా తీయడంతో పాటుగా,అంగన్‌వాడీలపై నివేదికలు తెప్పించుకోవాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు పనులు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు.బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.ప్రపంచవ్యాప్తంగా పోటీనెదుర్కుంటున్న పరిణామాలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు.ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పొరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందిపుచ్చేలేతో పటిష్టంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు,ఆటోపనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారులకైతే నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపున్న చిన్నారులకు టేకోహోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనడం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్డు సరఫరా చేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. అంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికత విషయంలో కచ్చితంగా ఉండాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 13,072 గ్రామాల్లో
# డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తి

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూహక్కు,భూరక్ష పథకం మూడవ దశను 2024 జనవరి నాటికి పూర్తి చేయాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. వెలగపూడి లోని సచివాలయంలో మంగళవారం జగనన్న భూహక్కు-భూరక్ష పథకంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ,ధర్మాన ప్రసాదరావు,ప్రభుత్వ ప్రధాన సలహాదారు అజేయ కల్లాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతున్న సమగ్ర సర్వేపై మంత్రుల కమిటీ సమీక్షించింది. దేశం లోనే అత్యంత వేగంగా సమగ్ర సర్వే మన రాష్ట్రం లోనే జరుగుతోందని ఇప్పటి వరకు రెండు దశల్లో సర్వే పూర్తి చేశామని మంత్రులు తెలిపారు. మొదటి రెండు దశల్లో మొత్తం నాలుగు వేల గ్రామాలో సర్వే ప్రక్రియ పూర్తి చేసి, భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మూడోదశ సర్వేను వచ్చే ఏడాది జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా అన్ని విభాగాల అధికారులు పని చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,072 గ్రామాల్లో డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తయ్యిందన్న మంత్రులు కమిటీ తెలిపింది. జగనన్న భూహక్కు, భూరక్ష పథకం ద్వారా అనేక మందికి సత్వర న్యాయం జరుగుతుందన్నారు. భూవివాదాలు తలెత్తకుండా భూహక్కుదారులకు న్యాయం జరుగుతుందన్నారు.



బుధవారం రామప్పగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

## చంద్రబాబుపై ఫైబర్‌నెట్ కేసులో నిర్ణయాన్ని
# 20కి వాయిదా వేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుపై ఫైబర్‌నెట్ కేసులో సిఐడి దాఖలు చేసిన పీటీ వారెంట్‌పై నిర్ణయాన్ని ఈ నెల20న వెల్లడిస్తామని విజయవాడ ఎసిబి కోర్టు తెలిపింది.చంద్రబాబును ఎసిబి కోర్టులో హాజరు పర్చాల్సి ఉంది.దాంతో సిఐడి మెమో దాఖలు చేసింది.ఇదే కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ శుక్రవారం విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ఇటీవల ప్రకటించింది.అంతవరకు ఆయనను అరెస్ట్ చేయొద్దని సిఐడి తరపు న్యాయవాదులకు సూచించింది.దీంతో పీటీ వారెంట్ నిర్ణయం ఈ నెల 20వ తేదికి వాయిదా వేస్తూ ఎసిబి కోర్టు ఉత్తర్వులు జారీచేసింది.

# అదనపు జడ్జిలు

న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రతిపాదన చేసారు. ఎపి గవర్నర్,ముఖ్యమంత్రులుసైతం ఈ ప్రతిపాదనను అంగీకరించారు.దాంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నలుగురు ప్రతిపాదిత సీనియర్ న్యాయవాదుల పేర్లను న్యాయమూర్తులుగా నియామకం చేసేందు సుప్రీం కోర్టుకు పంపించారు.ఈ న్యాయవాదుల గురించి క్షుణంగా పరిశీలించిన తరువాతనే సుప్రీంకోర్టు కొలీజియం వారిని న్యాయమూర్తులుగా నియామకానికి సిఫార్సు చేసింది.కొలీజియం సిఫార్సు మేరకు హరినాథ్ నూనేపల్లి,.కిరణ్మయి మండవ,సుమతి జగడం,న్యాయపతి విజయ్‌లు నూతన అదనపు న్యాయమూర్తులుగా రాష్ట్రపతి నియమించారు.

# 7కు వాయిదా

బాబు న్యాయవాదుల ద్వారా ఆదేశించారు. దాంతో పిటి వారెంట్ విచారణపై స్టే విధిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు తాజా నిర్ణయాన్ని అనుసరించి నవంబరు 7 వరకు స్టే కొనసాగుతుంది. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు బెయిల్ పిటిషన్ పెండింగ్‌లో ఉంది.

# ప్రజల పక్షాన ఉండాల్సిన ఇఆర్‌సి జగన్‌రెడ్డికి దాసోహం

## టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర విమర్శ

**అమరావతి, అక్టోబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి నెలనెలా పెంచుతున్న విద్యుత్ ఛార్జీలతో సామాన్యులు విద్యుత్ బోర్డుపై చెయ్యి పెట్టలానికి జంకుతున్నారని, ఇఆర్‌సి (ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్)ను వైకాపా ప్రభుత్వం తన చెప్పుచేతల్లో పెట్టుకున్నందునే విద్యుత్ ఛార్జీల పెంపుపై సదరు విభాగం స్పందించలేని స్థితిలోఉందని టిడిపి సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆరోపించారు. జగన్‌రెడ్డి దోపిడీకి అడ్డుకట్ట వేయలేని నిస్సహాయస్థితిలో ఇఆర్‌సి ఉండటందారుణమని నరేంద్ర వ్యాఖ్యానించారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఇఆర్‌సి మెడపై కత్తిపెట్టి జగన్‌సర్కార్ తన ఇలు సాగిస్తోందని దుయ్యబట్టారు.. కమీషన్ల కోసం అధిక ధరకు బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తూ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను గాలికొదిలేస్తే అవి ఎలా మనుగడ సాగిస్తాయని అన్నారు. ఇఆర్‌సిని అడ్డుపెట్టుకునే జగన్ సర్కార్ విద్యుత్ బిల్లుల మోతమోగిస్తోందన్నారు. ఈప్రభుత్వంలోనే ఇఆర్‌సి విచిత్రమైన నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. పవర్ హాలిడేలు ఆమోదంచే పరిస్థితికి ఇఆర్‌సి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు..కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి తక్కువ ధరకు లభిస్తున్న విద్యుత్‌ను కొనకుండా, జగన్ ప్రభుత్వం బయట మార్కెట్‌లో ఎక్కువ ధరక ఎందుకు కొనుగోలు చేస్తోందని నిలదీశారు. ఇదివరకు ఇండస్ట్రీస్‌లో క్యాప్టివ్ జనరేషన్ ఉండేదని, ఈ ప్రభుత్వం వచ్చాక స్థానిక పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు పెడితేనే క్యాప్టివ్ జనరేషన్‌కు అనుమతిస్తామని మెలిక పెట్టిందన్నారు. ఇలాంటి తలతిక్క నిర్ణయాలతో ప్రజలపై భారం వస్తే, జగన్‌రెడ్డి మాత్రం విలాసాల్లో మునిగితేలుతున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో ఏ ఒక్క పరిశ్రమ యాజమాన్యం కూడా న్యాయస్థానాలకు వెళ్లలేదని, రాష్ట్రం నుంచి సుజలాన్ సంస్థ ఎందుకు పోయిందన్నారు. నెల్లూరు సమీపంలోని గమేశ సంస్థ ఎందుకు మూతపడిందన్నారు.. వైఎస్సార్సీ ప్రభుత్వం విధానాల వల్లకాదా? అని ప్రశ్నించారు.. గతంలో ఎపి విండ్, సోలార్ పవర్ ఉత్పత్తికి హబ్‌గా ఉండదేది కానీ నేడు ఎక్కడ చూసినా విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమల కార్యకలాపాలు సాగటం లేదన్నారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఏకంగా జగన్ సర్కార్‌పై కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయన్నారు. జగన్ విధానాలు, బెదిరింపుల కారణగానే పెట్టుబడిదారులు రాష్ట్రంవైపు చూడటం లేదన్నారు.



బుధవారం పాట్నాలో రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను బహూకరిస్తున్న బీహార్ ముఖ్యమంత్రి నితీష కుమార్

```
SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:18/10/23
DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 294187
2nd Prize Rs.7000/- 73651
3rd Prize Rs.3500/-
31036 46382 56431 57521 79997
83497 86014 86766 92573 93909
4th Prize Rs.200/-
0897 1240 2988 3474 3802 4765 5027
5618 9558 9829
5th Prize Rs.100/-
0728 0773 1666 2528 3501 3587 4336
6245 7140 8903
6th Prize Rs.50/-
0025 1353 3098 4492 6067 7112 8704
0042 1539 3137 4565 6068 7121 9102
0214 1622 3373 4574 6074 7133 9286
0245 1717 3410 4687 6102 7198 9336
0401 1830 3479 5066 6126 7235 9544
0458 1876 3515 5088 6176 7330 9646
0488 2045 3801 5165 6325 7352 9907
0501 2053 3862 5266 6358 7722 9928
0536 2294 3868 5352 6391 7812 9959
0590 2397 4020 5665 6478 7870 9975
0979 2514 4045 5792 6553 7879
1017 2520 4203 5826 6572 8090
1075 2576 4206 5932 6645 8204
1147 2663 4221 6003 6753 8461
1342 2702 4340 6004 6834 8491

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 987750
2nd Prize Rs.7000/- 34673
3rd Prize Rs.3500/-
02080 11330 61659 62304 65360
81672 85619 92856 98525 98931
4th Prize Rs.200/-
2209 2485 2670 3546 4749 6871 6916
6958 7144 8748
5th Prize Rs.100/-
0607 1104 1240 2480 4271 4501 5449
6109 6250 8657
6th Prize Rs.50/-
0112 1299 2793 4113 6041 7376 9222
0317 1376 2810 4148 6316 7589 9373
0335 1444 2911 4221 6361 7847 9431
0584 1547 2971 4233 6421 7960 9501
0599 1845 3022 4469 6422 8047 9534
0656 1930 3199 4646 6560 8052 9543
0727 2055 3207 4795 6598 8136 9562
0835 2091 3267 5282 6615 8295 9720
1032 2147 3357 5544 6739 8501 9726
1044 2179 3545 5658 6786 8750 9987
1079 2308 3639 5750 6814 8963
1120 2470 3696 5780 6906 8979
1125 2678 3941 5793 6971 9076
1234 2710 3998 5980 7252 9163
1250 2767 4002 6039 7265 9183

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:18/10/23
DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 755932
2nd Prize Rs.7000/- 49259
3rd Prize Rs.3500/-
11169 26137 26367 31579 41382
62039 67337 74992 77467 77535
4th Prize Rs.200/-
0473 0799 1249 1874 2916 3889 4296
4466 4661 9131
5th Prize Rs.100/-
0166 1638 1696 3155 4615 5302 6074
7723 8874 9741
6th Prize Rs.50/-
0065 1620 2524 4196 5496 7361 8560
0092 1646 2592 4303 5549 7508 8584
0124 1655 2596 4310 5559 7521 8643
0202 1665 2686 4350 5572 7628 8843
0219 1672 2743 4388 5666 7674 9258
0222 1896 2785 4407 5702 7772 9320
0272 1915 3009 4639 5809 7812 9363
0360 1943 3083 4778 5817 7852 9725
0470 1987 3273 4863 6047 7973 9746
0943 2031 3686 4881 6076 7988 9831
1053 2202 3816 4890 6117 8060
1056 2222 3897 5071 6299 8129
1176 2228 4088 5103 6474 8280
1531 2291 4096 5159 6707 8426
1606 2472 4125 5198 6766 8531

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 719699
2nd Prize Rs.7000/- 32375
3rd Prize Rs.3500/-
09909 29193 32232 50044 56142
68920 71757 77162 78773 94806
4th Prize Rs.200/-
0498 1718 3811 4818 5476 5727 6331
8330 8353 8886
5th Prize Rs.100/-
2510 3849 4955 5064 5459 6567 8306
8525 8704 9967
6th Prize Rs.50/-
0103 1700 2720 4021 5566 6917 8839
0121 1703 2822 4307 5726 6937 8864
0343 1715 3002 4378 5929 7067 8969
0356 1716 3141 4399 6099 7129 9399
0477 1871 3210 4501 6125 7462 9538
0502 1898 3313 4572 6170 7468 9644
0849 1903 3331 4580 6210 7596 9680
0998 1922 3353 4680 6246 7672 9765
1126 2051 3357 4859 6363 8074 9785
1163 2277 3494 4960 6414 8408 9829
1286 2321 3724 5037 6422 8587
1501 2483 3729 5254 6782 8650
1550 2572 3809 5287 6794 8713
1645 2594 3812 5306 6854 8725
1659 2652 3914 5447 6893 8794

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:18/10/23
DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 257230
2nd Prize Rs.7000/- 96785
3rd Prize Rs.3500/-
05156 06323 11275 20955 39066
68973 77853 77980 79611 83278
4th Prize Rs.200/-
0343 0405 1249 1536 3525 3561 3640
4414 5343 7333
5th Prize Rs.100/-
0316 1483 1710 1845 3307 4568 5505
6401 7290 9761
6th Prize Rs.50/-
0169 1846 3610 4946 6789 8055 8963
0370 1859 3621 5233 7004 8083 9050
0386 1863 3906 5342 7092 8309 9055
0484 2349 3907 5445 7309 8356 9104
0635 2486 3918 5611 7404 8371 9253
0888 2504 3939 5870 7433 8565 9386
0960 2729 3945 6142 7473 8633 9636
1056 2984 4157 6207 7546 8651 9758
1077 3086 4271 6263 7552 8694 9813
1150 3146 4301 6494 7674 8719 9996
1289 3157 4378 6555 7884 8776
1487 3272 4556 6594 7935 8790
1531 3348 4591 6622 7937 8805
1760 3429 4878 6634 7992 8865
1765 3564 4936 6639 8010 8940

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 863986
2nd Prize Rs.7000/- 82422
3rd Prize Rs.3500/-
04318 09513 09906 10923 13563
14457 15622 19073 23784 60182
4th Prize Rs.200/-
0343 3055 3092 3391 3840 4033 6098
6574 6929 8104
5th Prize Rs.100/-
1081 1880 2009 3101 3862 3936 3978
5920 7803 8726
6th Prize Rs.50/-
0051 1627 3032 4355 5700 7212 8653
0058 1740 3109 4448 5799 7245 8731
0145 1760 3140 4621 5898 7382 8791
0321 2159 3156 4731 6054 7422 8843
0417 2184 3198 4747 6072 7525 8847
0418 2194 3324 4860 6078 7582 8954
0509 2425 3401 4861 6363 7670 9159
0617 2479 3572 4924 6436 7775 9378
0870 2525 3734 5057 6505 7917 9769
1171 2588 3929 5222 6560 8192 9933
1186 2788 4114 5280 6616 8244
1191 2810 4143 5289 6718 8352
1218 2859 4226 5300 6743 8427
1404 2882 4278 5559 7011 8438
1622 2940 4301 5630 7107 8550

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:18/10/23
DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 574998
2nd Prize Rs.7000/- 87722
3rd Prize Rs.3500/-
04311 06076 15876 32308 33851
66392 79147 79566 86188 93706
4th Prize Rs.200/-
0435 3352 6117 7404 7514 8039 8242
8961 9136 9499
5th Prize Rs.100/-
2867 3137 3722 3951 3963 4055 4669
5596 6083 6914
6th Prize Rs.50/-
0034 1271 2847 4244 6052 7081 8204
0055 1476 2916 4280 6137 7175 8460
0102 1503 3299 4390 6264 7241 8813
0115 1598 3492 4463 6285 7396 8852
0223 2073 3637 4543 6339 7413 8858
0348 2186 3681 4600 6360 7433 8939
0368 2197 3726 4707 6463 7549 9591
0502 2257 3749 4779 6544 7700 9610
0558 2303 3766 5083 6614 7714 9734
0583 2390 3834 5538 6684 7835 9927
0820 2446 3863 5750 6692 7836
0824 2587 3911 5771 6799 7866
0880 2625 3916 5906 6897 7883
0973 2641 3936 5924 6949 8085
1149 2761 3980 5952 7062 8182

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 863525
2nd Prize Rs.7000/- 72930
3rd Prize Rs.3500/-
16442 17790 29593 40070 46695
60595 75481 82339 82386 91106
4th Prize Rs.200/-
0229 1030 4490 6676 6807 7380 7959
8604 9430 9881
5th Prize Rs.100/-
0509 1137 1347 1417 1880 3362 7208
7941 8087 8398
6th Prize Rs.50/-
0019 1235 3017 3683 5205 6573 8272
0251 1369 3018 3695 5269 6585 8336
0316 1387 3068 3769 5390 6979 8358
0350 1398 3099 3833 5475 6982 8377
0408 1568 3106 3915 5559 7313 8395
0461 1577 3125 4073 5563 7417 9046
0677 1692 3144 4200 5730 7453 9109
0740 1809 3151 4341 5742 7526 9598
0784 1899 3276 4499 5813 7669 9732
0808 1952 3340 4693 5859 7673 9997
0836 2019 3386 4715 5972 8034
0850 2044 3444 4854 5998 8040
0852 2414 3472 4947 6126 8076
0868 2665 3512 4987 6517 8237
0871 2884 3538 5132 6558 8238

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:18/10/23
DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 625341
2nd Prize Rs.7000/- 43691
3rd Prize Rs.3500/-
02421 05779 13443 22884 27295
37481 55391 90620 93517 96093
4th Prize Rs.200/-
1029 2200 3625 4185 4924 5730 7622
8513 8644 8963
5th Prize Rs.100/-
0536 3069 3345 5857 6407 7695 7827
8401 9286 9591
6th Prize Rs.50/-
0024 1878 3310 5095 6383 7655 9047
0376 1926 3338 5296 6450 7671 9106
0414 2053 3431 5393 6666 7893 9188
0499 2081 3480 5394 6714 8062 9246
0897 2406 3489 5689 6764 8100 9314
1114 2554 3846 5796 6815 8123 9510
1171 2666 3873 5828 6958 8166 9530
1258 2757 4038 5891 6959 8255 9586
1293 2786 4102 5976 6969 8394 9754
1320 2816 4190 6100 6990 8463 9995
1391 2867 4232 6120 7009 8730
1440 2915 4279 6210 7129 8799
1627 2952 4453 6266 7171 8818
1638 3079 4455 6316 7244 8824
1650 3213 4900 6352 7576 8890

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 132820
2nd Prize Rs.7000/- 56442
3rd Prize Rs.3500/-
06392 20554 41974 42275 47860
57774 60719 63807 72913 97609
4th Prize Rs.200/-
0905 0987 1147 1796 2045 6631 6683
7853 8568 8895
5th Prize Rs.100/-
0917 3116 3330 3511 4522 4715 4996
5125 5582 7772
6th Prize Rs.50/-
0087 1738 3318 4312 5919 7361 8790
0325 1901 3397 4329 5952 7583 8835
0369 1907 3405 4405 6030 7655 9224
0381 1943 3513 4494 6116 7683 9253
0717 2009 3553 4544 6453 7710 9271
0775 2218 3575 4566 6502 7779 9503
0868 2383 3620 4757 6580 7953 9542
0922 2467 3653 4759 6614 7981 9582
0943 2740 3754 4947 6815 7984 9669
0944 2833 3909 5132 6844 8015 9785
1110 2837 3935 5205 6906 8241
1144 2843 4101 5438 7020 8349
1244 2874 4197 5495 7194 8495
1470 3027 4229 5529 7203 8612
1730 3222 4304 5909 7329 8704

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:18/10/23
SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 218841
2nd Prize Rs.7000/- 64643
3rd Prize Rs.3500/-
29499 31102 31526 42680 53825
64343 75435 75654 86221 97415
4th Prize Rs.200/-
0515 2254 2703 3684 3690 6112 7409
8507 9088 9770
5th Prize Rs.100/-
0578 2278 2897 5834 6581 6986 7951
9101 9219 9407
6th Prize Rs.50/-
0092 1789 3452 5014 6381 7473 9149
0099 2020 3487 5052 6401 7558 9194
0132 2118 3634 5131 6474 7585 9199
0280 2129 3669 5149 6480 7691 9321
0347 2549 4022 5230 6545 7796 9482
0439 2618 4063 5282 6594 7824 9546
0801 2859 4113 5355 6600 7940 9747
1064 2937 4169 5371 6971 8026 9793
1186 2950 4425 5603 6995 8475 9919
1220 2998 4451 5617 7113 8549 9965
1505 3147 4536 5736 7147 8561
1547 3148 4545 5752 7276 8597
1557 3291 4774 5897 7324 8646
1615 3310 4891 6030 7346 8712
1654 3336 5010 6360 7456 8981

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 685222
2nd Prize Rs.7000/- 41709
3rd Prize Rs.3500/-
17570 28236 39110 39895 52818
63399 74290 85893 96387 96868
4th Prize Rs.200/-
0039 1920 2341 3983 4244 4867 5605
6223 6979 7436
5th Prize Rs.100/-
0471 1005 1856 2190 3092 3827 5587
5897 7473 8148
6th Prize Rs.50/-
0234 1648 3174 4042 6287 7186 9004
0261 1889 3182 4074 6443 7434 9123
0574 1985 3196 4298 6491 7528 9148
0759 2052 3199 4305 6499 7553 9158
0822 2178 3215 4346 6554 7668 9217
0995 2224 3220 4421 6693 7677 9261
1024 2327 3302 4428 6753 7693 9409
1127 2437 3379 4608 6798 8282 9423
1244 2514 3568 4733 6821 8307 9425
1258 2600 3613 4851 6839 8349 9620
1321 2715 3642 5280 6876 8577
1340 2860 3658 5529 7080 8670
1523 2929 3719 5556 7083 8694
1582 3003 3890 5580 7138 8876
1597 3142 3894 6277 7167 9001
```

# 'సుప్రీం'కు ఎపి

దేశ్‌కు కేటాయించిన జలాల(45టీఎంసీలు)ను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేసి,వాటాలు తేల్చి, ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేయాలని నిర్దేశించింది.ఈ క్రమంలో ఏపీ జగన్ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు.అంతరాష్ట్ర నదీ జల వివాదాల(ఎఎస్‌ఆర్‌డబ్ల్యూడీ- ఇంటర్‌స్టేట్ రివర్స్ వాటర్ షేరింగ్ డిస్‌ప్యూట్స్) చట్టం-1956 సెక్షన్-1 ప్రకారం కొనసాగుతున్న కృష్ణా జల వివాదాల ట్రిబ్యూనల్(కేడబ్ల్యూడీటీ)-2కు మరిన్ని విధి విధానాల జారీకి కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలపడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణా ప్రభుత్వం 2014జూలై14న చేసిన ఫిర్యాదు ప్రకారం ఈ విధి విధానాలను కేవలం ఆంధ్రప్రదేశ్,తెలంగణ రాష్ట్రాలకే పరిమితం చేసారని గుర్తుచేసారు.ఈ విధి విధానాల నుంచి కృష్ణానదీ పరివాహక ప్రాంతం(బేసిన్)లోని మిగతా రెండు రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటకలను పూర్తిగా మినహాయించి, ఎపీ,తెలంగాణలకే పరిమితం చేయాలని ఏక పక్షంగా సూచించడం అశాస్త్రీయం అన్నారు.దీంతో పాటు జాతీయ సంపదైన జలవనరులను న్యాయబద్ధంగా వినియోగించుకోవడానికి కుడా విరుద్దమని స్పష్టం చేసారు.కేంద్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల కృష్ణా జలాలపై ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. న్యాయపరమైన చిక్కులను పరిశీలించి,ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు తీసుకోకుండా కేంద్ర జలశక్తిశాఖను ఆదేశించాలని ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు. ఐఎస్‌ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లోని సెక్షన్-4 ప్రకారం కృష్ణా జలవివాదాల ట్రిబ్యునల్-1(కేడబ్ల్యుడీటీ-కృష్ణావాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.కేడబ్ల్యూడీటీ-1 ఇచ్చిన తుది నివేదిక ఆధారంగా 1976 మే31 గెజిట్‌ను ప్రచురించింది. కృష్ణానదిలో 2,130 టీఎంసీల జలాలు అందుబాటులో ఉన్నాయని కేడబ్ల్యూడీటీ-1 లెక్కట కట్టింది.-75శాతం లభ్యత ఆధారంగా ఆ మేరకకు నీటి లభ్యత ఉంటుందని అభిప్రాయపడింది.ఈ అంచనాకు అనుగుణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టీఎంసీలు కేటాయించింది.2,130 టీఎంసీల కన్నా అధికంగా ఉన్న జలాలు అంటే మిగులు జలాలను వినియోగించుకునే స్వేచ్ఛను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చింది.ఐఎస్‌ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లో సెక్షన్-6(1) ప్రకారం కేడబ్ల్యూడీటీ-1 అవార్డు సుప్రీం కోర్టు డిక్రీతో సమానం.అనంతరం కృష్ణా జలాల పంపిణికి ఐఎస్‌ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లోని సెక్షన్-4(1) ప్రకారం 2004 ఏప్రిల్2న కేడబ్ల్యూడీటీ-2(బ్రిజెష్‌కుమార్‌ట్రిబ్యునల్)ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ ట్రిబ్యునల్2010 డిసెంబర్30న సెక్షన్-5(2) ప్రకారం నివేదిక సమర్పించింది. ఆ తరువాత 2013 నవంబర్29న సెక్షన్5(3) ప్రకారం కేడబ్ల్యూడీటీ-1 ద్వారా అప్పటికే 75శాతం లభ్యత ఆధారంగా చేసిన 2,130 టీఎంసీల కేటాయింపులును నిర్ధారిస్తూ కేడబ్ల్యుడిటి-2 నివేదిక సమర్పించింది. బేసిన్‌లోని రాష్ట్రాలకు సగటు ప్రవాహాలతో సహా 65శాతం లభ్యత ఆధారంగా అదనపు నీటిని కుడా కేటాయించింది.దీనికి కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 194 టీఎంసీలు కేటాయించింది.దాంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన మొత్తం కేటాయింపులు 1005 టీఎంసీలు(811 టీఎంసీలు+194 టీఎంసీల)గా ఉన్నాయి. దీంతో పాటు 2578 టీఎంసీల కంటే ఎక్కువగా ఉండే అదనపు ప్రవాహాలను ఉపయోగించుకోవడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్వేచ్ఛను ఇచ్చింది.కేడబ్ల్యుడీటీ-2 నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఐదు స్పెషల్‌లీవ్‌పిటిషన్లు (ఎస్ఎస్ఎల్పీ) కృష్ణా బేసిన్‌లోని రాష్ట్ర ప్రభుత్వాలు దాఖలు చేసాయి.సెక్షన్5(2) ప్రకారం కేడబ్ల్యుడీటీ-2 ఇచ్చిన నివేదికను పక్కన పెట్టాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును అభ్యర్దించింది. సుప్రీం కోర్టు 2011 సెప్టెంబరు16 జారీ చేసిన ఉత్తర్వులు ద్వారా కేడబ్ల్యుడీటీ-2లోని సెక్షన్5(2) కింద ఇచ్చిన నివేదికపై స్టే ఇచ్చింది.అన్ని ఎస్ఎస్ఎల్పీలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి.

ఈ అంశాన్ని 2021 ఆగస్టు 17న, తరువాత 2022 జూన్25న కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.ట్రిబ్యునల్ ద్వారా జరిగిన కేటాయింపులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగు అవసరాలకు తగిన నీటి లభ్యత లేకపోవడం,కృష్ణానది నీటిని రాష్ట్ర వాటాలకు అనుగుణంగా వినియోగించుకోవాల్సిన అవశ్యతకతను సిఎం జగన్ ప్రధాని రాసిన లేఖలో స్పష్టం చేసారు.ఆయా ట్రిబ్యునల్స్ పరిధిలోని అంశాలు,తమకు న్యాయపరంగా నీటి జలాల పంపిణీ అంశాలను దృష్టిలో ఉంచుకునే తాము జలవివాదాలను పరిష్కరించాలని కోరుతున్నట్లు సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి రాసిన లేఖలో స్పష్టం చేసారు.కృష్ణా నదీ జలాలను రెండు తెలుగు రాష్ట్రా మధ్య పంపిణీ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌కు కొత్త విధి విధానాలను ప్రతిపాదించింది. అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కార చట్టంలోని సెక్షన్3,5(1),12లను అనుసరిం ట్రైబ్యునల్‌కు రెండు విధి విధానాలను ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు కేంద్రజలశక్తి శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

కృష్ణా నది జలవివాద పరిష్కార ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811టీఎంసీలు, దానికి అతీతంగా కేటాయించిన అదనపు జలాలు,పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణాకు తరలించడానికి వీలుగా గోదావరి ట్రైబ్యునల్ సమైక్య రాష్ట్రానికి చేసిన కేటాయింపుల్లోని వాటాను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేలా కేంద్రప్రభుత్వం ట్రైబ్యునల్ తాజా విధివిధానాలను ప్రతిపాదించింది.ఈ గెజిట్‌ను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం చేయాలని సీఎం జగన్ కేం ద్రానికి విజ్ఞప్తి చేసారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సిఎం జగన్ ఇదే అంశంపై విజ్ఞాపన పత్రాన్ని స్వయంగా అందజేసారు.సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీ,అమిత్‌షాలకు లేఖలను అందించిన నేపథ్యంలో నూతన విధి విధానాలను ఖరారు చేస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ పరిణామాల నడుమ ఏపీ ప్రభుత్వం బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్‌పై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సుప్రీం కోర్టు ఈ పిటిషన్‌పై త్వరలో విచారణ తేదిని ప్రకటించనుంది.

## వారం - వర్జ్యం

తేది : 19-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
పంచమి రా. 11.18, జ్యేష్ఠ రా. 9.21,
వర్జ్యం లేదు.
దుఃఉ. 9.55-10.42,
2) మ. 2.36-3.22, చిత్త కార్తె
శుభసమయం ఉ. 8.00-8.40
రాహుకాలం మ. 1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రుణాలు కొంతవరకు తీరుస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** బాధ్యతలు పెరిగినా సమర్ధ వంతంగా నిర్వహిస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. శుభవార్తలు అందుకొంటారు.

**కర్కాటకం :** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**సింహం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. వాహనయోగం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. స్వల్ప ధనలాభం.

**మకరం :** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగా వుండును.

**కుంభం :** సంఘ సేవకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** చిన్ననాటి మిత్రుల నుండి ఆహ్వానాలు అందుతాయి. యోగా, మెడిటేషన్ లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

వార్తా మెయిల్ – గత వారం సంపుటిపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

19-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 260, పేజీలు : 10+4 వెల : 6.50



ఎస్పీనేత ఆజంఖాన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష

గగన్‌యాన్ ప్రయోగానికి ముందుగా కీలక పరిశోధన

5లో




హరినాథ్ నూనెపల్లి కిరణ్మయి మండవ సుమతి జగడం న్యాపతి విజయ్

### హైకోర్టుకు నలుగురు

## అదనపు జడ్జిలు

### రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టుకు నూతనంగా నలుగురు అదనపు న్యాయమూర్తులను రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ నియమించారు. హరినాథ్ నూనేపల్లి,.కిరణ్మయి మండవ,సుమతి జగడం, న్యాయపతి విజయ్‌లు హైకోర్టు నూతన అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. ఎపి హైకోర్టులో న్యాయమూర్తులుగా వున్న వీరినిసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం సిఫార్సు చేసింది. ఇప్పుడు ఆ నలుగురు అదనపు న్యాయ మూర్తులుగా నియమితుల య్యారు. ఎపి హైకోర్టులో 37 మంది న్యాయమూర్తుల నియామక అవకాశం ఉండగా,ఇప్పటికి 27మంది జడ్జీలు ఉన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి2023న హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి తన ఇద్దరుసహచర సీనియర్‌న్యాయమూర్తులతో కలిసి నలుగురు

≫2

## బ్రిజేష్ ట్రిబ్యునల్‌పై



# 'సుప్రీం'కు ఎపి

### నీటి పంపకాల కొత్త విధివిధానాలను సవాల్ చేసిన రాష్ట్రం

### అభ్యంతరాలపై ప్రధాని మోడీకి లేఖరాసిన సిఎం జగన్

### జలవనరులపై న్యాయబద్ధంగా వ్యవహారించాలని వినతి

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్‌పై ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.కేంద్రం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కొత్త విధానాలను ఖరారు చేస్తూ నిర్ణయంతీసుకుంది,ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సుప్రీంకోర్టు పిటిషన్‌ను దాఖలు చేసింది,ఈ పిటిషన్ సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాకు కృష్ణానదీ జలాల పంపిణీ కేటాయింపులకు సంబంధించి జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యుడీటీ)-2కు కొత్త విధి విధానాల (టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్)ను కేంద్రం జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేడబ్ల్యుడీటీ-1 (బచావత్ ట్రిబ్యునల్) కేటాయించిన 811 టీఎంసీలతో పాటు, పోలవరం ప్రాజెక్టు నుంచి కృష్ణాకు మళ్లించే గోదావరి జలాలకుగాను, గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్ర

≫2

# చంద్రబాబు ఆరోగ్య స్థితిపై ఆందోళన



### హెల్త్ బులెటిన్‌ను కుటుంబ సభ్యులకు ఎందుకివ్వరు?

### లాయర్ల ములాఖత్‌ను ఎందుకు తగ్గించారు?

### మాజీ మంత్రులు కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృత క్రీడకు ఫుల్‌స్టాప్ పడాలని మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర అన్నారు. అధికారులు ఇచ్చే మందులతో చంద్రబాబుకు ఉపశమనం లభించలేదని, చంద్రబాబు హెల్త్ బులిటెన్‌ను కుటుంబ సభ్యులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. చంద్రబాబుతో లాయర్లు రోజువారీ అయ్యే ములాఖత్‌లను కూడా తగ్గించారని, దళితులను చంపిన వారికి, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసరంగా ములాఖత్‌లకు అవకాశం ఇస్తున్నారని మండిపడ్డారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో బుధవారం లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర కారాగారంవద్ద కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. కళా వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మాకు ఆందోళన ఉందని చంద్రబాబుకు చేసే వైద్యపరీక్షలు, డాక్టర్లు ఏం సలహాలు ఇచ్చారో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని భువనేశ్వరి ఇటీవల అధికారులకు లేఖ కూడా రాశారన్నారు. చంద్రబాబు వైద్య నివేదికను వ్యక్తిగత డాక్టర్లకు పంపిస్తే పాత మందులకు మార్పులు చేర్పులు చేస్తే గాని పరిస్థితి మారుతుందేమో చూడాలి. వైద్య నివేదికలు ఇవ్వకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలతో 40 రోజులుగా చంద్రబాబును జైల్లోపెట్టారు. 40 రోజులుగా ఒక్కఆధారం కూడా కోర్టులకు చూపించలేదు. ప్రజాస్వామ్యంలో పాలకులు ఉండే విధంగా జగన్ ఉండటం లేదు. ఈ ప్రభుత్వంలో ఎవరికీ స్వేచ్ఛ లేదు. జైళ్ల శాఖ డిఐజీ ప్రభుత్వాన్ని మెప్పించేలా మాట్లాడుతున్నారు. పోలీస్ వ్యవస్థలకు కొన్ని విలువలు ఉంటాయి. వాటికి అనుగుణంగా నడుచుకోవాలి. జగన్ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని పోలీసులను పావులా వాడుకుంటున్నారని విమర్శించారు. డాక్టర్ల నివేదికను వెంటనే కుటుంబ సభ్యులకు ఇవ్వాలి. ఆరోగ్య నివేదిక డాక్టర్లు ఇవ్వకుండా .. పోలీసులు ఎందుకు ఇస్తున్నారు. చంద్రబాబు వైద్య నివేదికలు ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు అందించాలని కళా వెంకట్రావు డిమాండ్ చేశారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి చూస్తే బాధగా ఉంది. 14 ఏళ్లు సిఎంగా చేసిన వ్యక్తి పట్ల ఇష్టానుసరంగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో కుటుంబ సభ్యులకు కూడా చెప్పరా అని ప్రశ్నించారు. లాయర్ల ములాఖత్‌ను కూడా తగ్గిస్తున్నారు. దళితులను చంపిన, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసరంగా ములాఖత్‌లకు అవకాశం ఇస్తున్నారు. భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బిసిలను అడ్డుకున్నారు. భువనేశ్వరిని కలిసేహక్కు బిసిలకులేదా .. పోలీసులు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా? చంద్రబాబును జైల్లో పెట్టిన నాటి నుండే వైసిపి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. చంద్రబాబుకు ఆరోగ్య పరంగా ఏదన్నా అయితే జగనేదే బాధ్యత అని కళా వెంకట్రావు, కొల్లు రవీంద్రలు హెచ్చరించారు.

### కొల్లు రవీంద్ర నిర్బంధంపై

## కౌంటర్ వేయండి

### - హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నిర్భంధంపై కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఎపి హైకోర్టు ఆదేశించింది. రవీంద్రను అక్రమంగా నిర్భందించారంటూ ఆయన సతీమణి నీలిమ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై హైకోర్టు విచారణ జరిగింది.ఫిర్యాదుదారు తరపున న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.కొల్లు రవీంద్రను పోలీసులు కొన్ని గంటల పాటు అక్రమంగా నిర్బంధించారని శ్రీనివాస్ న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.కొల్లు రవీంద్రపై కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు పోలీసులు తెలిపారు. నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించినా ఆయన తీసుకునేందుకు నిరాకరించారన్నారు. దీంతో పెద్దనేరాలకే 151 నోటీసు ఇవ్వాలి కదా అని పోలీసులను ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఆదేశించింది. దసరా సెలవుల తరువాత దీనిపై విచారణ చేస్తామని హైకోర్టు తెలిపింది.

### శిశుమరణాలు తగ్గించేందుకు

## గట్టి చర్యలు

### -సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాలను పూర్తి స్థాయిలో తగ్గించేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించే దిశలో కార్యచరణ కొనసాగాలన్నారు. పౌష్టికాహారంలోపం, రక్తహీనత ఉన్న చిన్నారులను గుర్తించి వారివిషయంలో తగిన పోషణను ఇవ్వాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటిని జల్లెడపట్టి రక్తహీనత, పౌష్టికాహారలోపం ఉన్నవారిని వైద్యఆరోగ్యశాఖ గుర్తిస్తుందన్నారు. వారికి మందులు, ఇతరత్రా ఆ శాఖ ద్వారా అందినప్పటికి, వెంట, వెంటనే వారి పోషణ విషయాన్ని స్త్రీసంక్షేమ శాఖ గుర్తించాలన్నారు.సంపూర్ణపోషణ్ ద్వారా వారికి మంచి ఆహారం అందాలన్నారు,మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సిఎంజగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంగన్ వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు చేసారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశంకల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేలఅంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతా క్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సిబ్బందికావాలన్నారు. ఖాళీగాఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనంనుంచి పిల్లలకు తెలుగు,ఇంగ్లీషు మాధ్యమాలపట్ల అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు.వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్ధులు ప్లే స్కూళ్ళలోచదివేస్టూడెంట్స్‌కన్నా అవగాహన కలిగివుండాలన్నారు. అంగన్

≫2

### చంద్రబాబు ముందస్తు బెయిలు పిటిషన్

## వచ్చే 7కు వాయిదా

### ఐఆర్‌ఆర్ కేసు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎపి హైకోర్టు బుధవారం విచారించింది.తదుపరి విచారణను నవంబరు7కు వాయిదా వేసింది.ఇదే అంశంపై సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్‌లో ఉంది.అందు వలన కేసుని వాయిదా వేసారు. అమరావతి రింగ్‌రోడ్డు కేసులో పిటి వారెంట్‌ను సిఐడి అధికారులు విజయవాడ ఎసిబి కోర్టు దాఖలు చేసారు. పిటి వారెంట్ విచారణపై స్టే విధిస్తూ గతంలోనే ఎపి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.తాజాగా ఆ ఉత్తర్వులను నవంబర్7 వరకు అమలు చేయవద్దని ఆదేశించింది. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో నిందితునిగా ఉన్నారు. ఆయన ఈ కేసుకు సంబంధించి 40రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్నారు.ఈ క్రమంలో ఆయనపై సిఐడి ఐఆర్‌ఆర్ కేసులో పిటివారెంటును ఎసిబి కోర్టులోవేసింది. దీనిపై హైకోర్టును చంద్ర

≫2

### దసరా సందర్భంగా

## 23, 24న సెలవులు

**విజయవాడ, అక్టోరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో దసరా సెలవుల్లో ప్రభుత్వం స్వల్పమార్పులు చేసింది. విజయదశమి(తిధి ధ్వయం) పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 24వ తేదిన సాధారణ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి బుధవారం కీలక ఉత్తర్వులు జారీ చేసారు.గతంలో 24వ తేదిన ఆప్షనల్(ఐచ్ఛిక సెలవు)హాలీడేగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల24న విజయదశమి రావడంతో ఈ రోజును సాధారణ సెలవుగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవోఆర్టీ నెంబరు 2047 ద్వారా ఇచ్చిన ఉత్తర్వుల్లో స్పష్టతను ఇచ్చారు.. దీంతో ఈ నెల,23,24లు సాధారణ శెలువు దినాలుగా ఉంటాయి.ఏపీ ప్రభుత్వం విద్యా సంస్థలకు ఈ నెల 14 నుంచి 11 రోజులపాటు దసరాసెలవులను ప్రకటించింది.ఈ సెలవుల్లో పాఠశాలలను నిర్వహించవద్దని తెలిపింది.లేని పక్షంలో తీవ్ర చర్యలను తీసుకుంటామని హెచ్చరించింది.

### నేడు 'సీమ'లో రైల్వే సహకార సొసైటీ ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలికి నేడు సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. రాయలసీమ జిల్లాతోపాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధి వరకు విస్తరించి ఉన్న గుంతకల్లు రైల్వే డివిజన్‌లో మొత్తం 5,585 మంది సొసైటీకి సభ్యులు/ఓటర్లు ఉండగా, డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఒక్కో పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారి ఒకరు, సహాయ పోలింగ్ అధకారి ఒకరు, ఒక ప్యూన్, మరో ఇద్దరు సెక్యురిటీ సిబ్బంది కలిపి మొత్తం ఐదుగురు చొప్పున మొత్తం 105 మంది ఎన్నికల విధులకై సిబ్బందిని నియమించారు. గుంతకల్లు సీనియర్ డిపిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 01లో 551 మంది ఓటర్లు ఉండగా, గుంతకల్లు స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 01లో 551 మంది ఓటర్లు ఉండగా, గుంతకల్లు స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 02లో 474 మంది, గుంతకల్లు సీనియర్ డిఎంఇ డీజిల్ షెడ్‌లో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 03లో 387 మంది, గుంతకల్లు సిటిటిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 04లో 268 మంది, గుంతకల్లు పివే కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 05లో 279 మంది, మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5,585 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# కేంద్ర ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**దసరా కానుకలు ప్రకటించిన మోడీ సర్కార్**

**6 పంటలకు మద్దతు ధర హెచ్చింపు**

**రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 18:** పండగ వేళ కేంద్ర ప్రభుత్వ,రైల్వే ఉద్యోగులతో పాటు రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎను 4 శాతం, రైల్వే ఉద్యోగాలను బోనస్ చెల్లింపులకు ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ మేరకు ఆమోదం తెలిపింది. గోధుమలకు కనీస మద్దుతు ధరను క్వింటాకు రూ.150 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కేబినెట్ సమావేశం అనంతరం నిర్ణయాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్‌ను (డిఏ) 4 శాతం పెంచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో కేంద్ర ఉద్యోగులకు ప్రస్తుతం ఇస్తున్న డిఎ 42శాతం నుంచి 46 శాతానికి పెరగనుంది. జూలై 1 నుంచి పెరిగిన డిఎ వర్తించనుంది. 7వ వేతన సంఘం ఉద్యోగులకు, 67.95 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుందని కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు.

**రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్**


రైల్వే ఉద్యోగులకు ఏటా ఇచ్చే ఉత్పాదకత అధారిత బోనస్‌కు సైతం కేంద్ర కేబినెట్ ఈ సందర్భంగా ఆమోదం తెలిపింది.2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 78రోజులకు సమానమైన వేతనాన్ని బోనస్‌గాచెల్లించనున్నారు. ఆర్‌పిఎఫ్ సిబ్బంది మినహా ట్రాక్ మెయింటెనర్లు,లోకో పైలెట్లు,ట్రెయిన్ మేనేజర్లు,స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు.. ఇలా అర్హులైన 11 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం రూ.1968.87 కోట్లు వెచ్చించనున్నారు.

**రబీ పంటలకు మద్దతు ధర పెంపు, ఆరు ఉత్పత్తులకు భారీ పెంపు**

రైతాంగానికి కేంద్రప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న రబీ సీజనుకు సంబంధించి ఆరు పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతున్నట్లు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశంలో వివిధ పంటలకు మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2024-25 సంవత్సరానికి గాను సన్ ఫ్లవర్, కందులు, శెనగ, ఆవాలు, గోధుమ, బార్లీ పంట లకు కనీస మద్దతు ధర పెంపునకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం 2024-25 సంవత్సరానికి సంబంధించి రబీ సీజనులో గోధుమల కనీస మద్దతు ధరను 150 రూపాయలు పెంచడంతో క్వింటా ధర 2,275 రూపాయలకు చేరింది. అలాగే బార్లీ ధరను 115 రూపాయలకు పెంపుదల చేయడంతో క్వింటాల్ ధర 1,850 రూపాయలకు చేరింది. ఇక శెనగ కనీస మద్దతు ధరను 105 రూపాయలకు పెంచింది. ఈ పెంపుతో క్వింటా శనగ ధర 5,440 రూపాయలకు పెరిగింది. మసూర్ పంట మద్దతు ధర 425 రూపాయలకు పెంపుదల కారణంగా క్వింటాల్ ధర 6,425 రూపాయలకు, ఆవాల మద్దతుధర 200 రూపాయలు పెంచడంవల్ల క్వింటాల్ ధర 5,650కు చేరింది.

# ఇజ్రాయెల్‌కు అండగా ఉంటాం

### అమెరికా అధ్యక్షుడు బైడెన్.. నెతన్యాహుతో భేటీ



**టెల్అవీవ్, అక్టోబరు 18:** సెంట్రల్ గాజాలోని ఆసుపత్రిపై జరిగిన దాడి ఇజ్రాయెల్ చేయలేదని, అది మిలిటెంట్ల పనేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఇదే విషయాన్ని చెప్పానని అన్నారు. ఆసుపత్రిపై దాడి ఘటన తనకెంతో ఆగ్రహం కలిగించిందన్న బైడెన్ హమాస్ మిలిటెంట్లపై పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా తరఫున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే బైడెన్ చేసిన ప్రకటనపై స్పందించిన హమాస్ అమెరికా గుడ్డిగా ఇజ్రాయెల్ వైపు మొగ్గుచూపుతోందని పేర్కొంది. గాజాలోని ఆసుపత్రిపై జరిగిన ఘటన నన్నెంతో కలచివేసింది. నా దగ్గర ఉన్న సమాచారం ఆధారంగా ఆ దారుణం వేరే బృందం చేసినట్లుగా కనిపిస్తోంది. అది ఇజ్రాయెల్ పని కాదు. హమాస్ మిలిటెంట్లు 1300 మందిని చంపారు. వారిలో 31 మంది అమెరికన్లు కూడా ఉన్నారు అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ పేర్కొన్నారు. గాజాలోని ఆసుపత్రిపై దాడికి ఇజ్రాయెల్ బాధ్యత కాదని అమెరికా చెప్పడాన్ని హమాస్ తోసిపుచ్చింది. అది అవాస్తవమని, కేవలం ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకే అలా చెప్పిందని పేర్కొంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. హమాస్‌పై దాడులు జరుపుతోన్న ఇజ్రాయెల్‌పై చమురు నిషేధాన్ని విధించి అమలు చేయాలని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి హుసియన్ అమీరబ్దుల్లాహియన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ సభ్యదేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ రాయబారులను బహిష్కరించడం వీటికి అదనమని చెప్పారు. ఇజ్రాయెల్, పాలస్తీనా సంక్షోభం వేళ ఒఐసి సభ్యదేశాలు అత్యవసరంగా బుధవారం సౌదీలోని జెడ్డాలో సమావేశమయ్యాయి. సెంట్రల్ గాజాలోని ఆసుపత్రిపై జరిగిన దాడిని ఐక్యరాజ్యసమితి ఖండించింది.

### త్రిపుర గవర్నర్‌గా బిజెపినేత ఇంద్రసేన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 18:** బిజెపి సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఇదేసమయంలో ఒడిశా గవర్నర్‌గా బిజెపికి చెందిన మరో సీనియర్ నేత రఘుబర్ దాస్ నియమితులయ్యారు. నూతనగవర్నర్ల నియామకానికి సంబంధించి బుధవారం రాత్రి రాష్ట్రపతి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నల్లు ఇంద్రసేనారెడ్డి బిజెపి జాతీయ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితుడుగా ఉన్నారు. ఇంతకు ముందు 2014లో బిజెపి జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేశారు. 1999లో అసెంబ్లీలో బిజెఎల్పీ నేతగా పనిచేశారు. 1983లో, 1985లో 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. నల్లు ఇంద్రసేనారెడ్డి తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు చెందిన వారు.

వార్త


కాగితం మీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేం.

-హర్స్

# జలవివాదాలు సృష్టించొద్దు!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం,పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనారాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి. అందులోనూ కీలకపదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుతోనో లేక కావాలని పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహాకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలకవిషయాల్లో ఎంతో దూర దృష్టితో అన్ని కోణాల్లో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకునేవారు. మిగిలిన సమస్యలు ఎలావున్నా నీటి విషయంలో మాత్రం ఎన్నోజాగ్రత్తలు తీసుకొని అడుగులు వేసేవారు.తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత గోదావరి, కృష్ణా నదీజలాల సమస్య పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నాన్చినాన్చి యేళ్లతరబడి పెండింగ్‌లో పెట్టి సమస్యను జటిలం చేస్తున్నదనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇటీవల తాజాగా నీటి విభజన సమస్యల పరిష్కారానికి తెరలేపారు. ఇందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. ఏదిఏమైనా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి తాగునీరు, సాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ఉభయ రాష్ట్రాల్లో చిన్న,పెద్ద కలిపి నలభైనదులు పొంగి పొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులు ఉన్నారు. బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు గతంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు. ఈ పార్టీ, ఆ పార్టీ అని లేకుండా అధికారంలో ఎవరున్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననిపిస్తున్నది. దీనికితోడు పాలకుల పక్షపాతం,అవగాహనారాహిత్యం, కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. ఇందులో ముఖ్యంగా తెలంగాణ, రాయలసీమ, ఆంధ్రలోని కొన్ని ఎగువ ప్రాంతాలున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీరు, తాగునీరు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొంతమేరకు సమస్యకు పరిష్కారం చూపగలిగిందని చెప్పొచ్చు. అయినా ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కరవు,దుర్భిక్షం, ఆకలిచావులు, ఆత్మహత్యలతో కొన్ని ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతి పెద్ద నీటివనరు అయిన గోదావరి, కృష్ణానదులు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చిందించి ఉత్పత్తులను పెంచే శ్రమజీవులున్నా కేవలం సాగు నీటి సౌకర్యాలు లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. ఇప్పటికీ ఈ రెండు నదుల నుంచియేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల అసమర్థతను చాటుతూ కళ్లముందే సముద్రం పాలవుతున్నాయి. మరొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అలమటిస్తున్నాయి. మరెన్నో వేలాది ఎకరాల భూమి నీరు లేక సాగుకు నోచుకోలేకపోతున్నది. ఒకనాడు వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. పెరుగుతున్న జనావాసాల ఆక్రమణతో అధికశాతం చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా వర్షం మీదనే ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకసారి నిండితే పండే అవకాశాలు లేవు.నిర్ణీత సమయంలో నిండితే తప్ప రైతులు బయటపడలేరు. వర్షాల పరిస్థితి ఎలావుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుణదేవుడు ఒక్కొక్కసారి ఒక్కో ప్రాంతంపై విరుచుకుపడి కుంభవృష్టి కురియడంతో అప్పటివరకు గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తున్న చిన్ననీటి వనరులు రాత్రికిరాత్రే నిండి కట్టలు తెగి తెల్లవారేసరికి ఒట్టిపోతున్నాయి. మరికొన్ని సాగుకోసమో లేక ఇళ్లపట్టాల కోసమో ఆక్రమణకు గురై శాశ్వతంగా అదృశ్యమైపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్రను పరిశీలించినా గతంలో చిన్ననీటి వనరులకు మనపెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారు. వాననీటిని వృధాగా పోనీయకుండా మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతి ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసేవారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న కుంటలను ఏర్పాటు చేయడం,అవి నిండితే వాటి మత్తడి ద్వారా మరో కుంటలోకి అలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటుచేశారు.వర్షాలవల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులను నిర్మించారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నా చిన్ననీటి వనరుల విషయంలో మాత్రం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శను మూటకట్టుకుంటున్నారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు మంచినీటి కోసం కూడా ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. అధికారులు సహకరించకపోతే ఎంతపెద్ద నాయకుడు ఉన్నా ఏమీ చేయలేరనేందుకు రాయలసీమ ఒక ప్రత్యేక ఉదాహరణగా చెప్పొచ్చు. ఏదిఏమైనా రెండు రాష్ట్రాల మధ్య నీటిసమస్యను పరిష్కరించేందుకు కేంద్రం శ్రీకారం చుట్టాలి. రెండు ప్రాంతాలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి.రాజకీయ కక్షను తీర్చుకోవడానికి నీటి వివాదాన్ని ఎగదోస్తే ఆ తర్వాత ఆర్పడం ఎవరితరం కాదు.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

**ఈమధ్యకాలంలో** కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు,అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలభద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. అభం,శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి.ప్రతిఒక్కరూ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగికదాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడితీరాలి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### చర్యలు తీసుకోవాలి

**సమాజంలో** అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండా చూడాల్సిన పోలీసు అధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలోఉంటున్న ప్రజలువారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చింది. అధికారులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసుస్టేషన్‌ల్లో సరైన సదుపాయాలు కల్పించింది.వేలకుపైగా జీతాలు తీసుకుంటూ కూడా కొంత మంది పోలీసు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూమామూళ్లను తీసుకుంటున్నారు.ఇప్పటికీ కొన్నిస్టేషన్లో అధికారులకు డబ్బుల ఆశచూపి ఏమి తెలియని అమాయకులను దోచుకుంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వాహనాల అతివేగం

**వాహనదారులు** అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా మైనర్ బాలురురోడ్లపై విపరీతమైన వేగంతో వెళ్తున్నారు.నగరాలు,పట్టణాలతోపాటుగా పెద్ద పెద్దగ్రామాల్లో కూడా మండలకేంద్రాలలో కూడాట్రాఫిక్‌సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.విద్య,వైద్య,వ్యాపారసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### షాపింగ్ మాల్స్ ఫుల్

**ఇదివరకు** పెద్దపెద్ద నగరాల్లో,పట్టణాల్లోఉండే షాపింగ్ మాల్స్ ఈరోజు చిన్న చిన్న పట్టణాలు ఆమాటకొస్తే కొంచెం పెద్ద పెద్ద గ్రామీణ ప్రాంతాల్లోవిస్తృతంగా విస్తరించడంతో నేటికీ భారత్‌లో చాలామంది గ్రామాల్లో నివసించడంవల్ల ఎక్కువజనాభా షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. ముఖ్యంగా అన్ని వస్తువులు ఒకే చోట దొరకడం, వివిధ బ్రాండ్‌లు అందుబాటులో ఉండటం, డిస్కౌంట్ ఆఫర్ల పేరుతో షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రంగా ఉండుట వలన కూడా షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. వివిధ పండుగలు పర్వదినాలు సందర్భంగా కొన్ని వస్తువులపై భారీ రాయితీలు ప్రోత్సాహకాలుఇస్తున్నారు. డోర్ డెలివరీ వంటివి సదుపాయాలు ఉన్నాయి. వన్ ప్లస్ వన్, బై వన్ గెట్‌వన్ ఫ్రీ వంటి పలు ఆఫర్లు వినియోగదారులకు మైకం కలుగచేస్తూ అవసరం లేని వస్తువులను కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ డబ్బు విలువ తెలుసుకోవాలి.

-ఐ.పి.రావు, హైదరాబాద్

### కష్టే ఫలి

**విజయం** అనే మంత్రదండాన్ని భగవంతుడు మనకు అల్లాఉద్దీన్ అద్భుత దీపంలాఒకేసారి మనకు అందివ్వడు. నిరంతర కృషి, పట్టుదల, దృఢచిత్తాన్ని బట్టి భగవంతుడు అనేక కఠిన పరీక్షలుపెడుతూ అంతిమంగా మాత్రమే మనకు విజయం అనే ఈ కిరీటాన్ని తలపై అధిష్టిస్తాడు. విజయం విజయం అంటూ వెంపర్లాడకుండా పరుగు లంకించుకోకుండా కష్టేఫలి అనే నానుడికి మనమంతా కట్టుబడి, మనమనుకున్న రంగంలో మన సర్వశక్తులు వడ్డినిరంతర సాధన చేస్తూపోతే అందుకు ఆ దేవదేవుని ఆశీస్సులు తోడైతే విజయం అనేది ఆఘమేఘాల మీద మన ఇంటి తలుపు తట్టడం తథ్యం.

-మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం

**భారత్** వేదికగా వన్డే ప్రపంచ కప్ జరుగుతున్న వేళ క్రికెట్ క్రీడాభిమానులకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సంతోషకరమైన వార్త ప్రకటించింది. 2028 లాస్ ఏంజెలిస్ విశ్వక్రీడల్లో టీ-20 క్రికెట్, స్క్వాష్, బేస్‌బాల్, లాక్రాస్, ఫ్లాగ్,ఫుట్‌బాల్ క్రీడాంశాలకు చోటు కల్పించింది. 1900లో తొలిసారిగా జరిగిన ప్యారిస్ ఒలింపిక్స్ లో క్రికెట్ భాగమైంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఆడుతున్న దేశాలు వందలోపే ఉన్నాయి. తాజా వన్డే ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో కేవలం 10 దేశాలు మాత్రమే పాల్గొంటున్నాయి.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కులాల వర్గీకరణ నివేదిక అమలు సాధ్యమా?

*నిజానికి జనాభా వివరాల సేకరణ సమయంలో కులాల గణాంకాలు సేకరించడం చాలా సులువైన మార్గం. కానీ కులాల వారీ గణన జరిగితే తమ అధికార పీఠాలు కదిలిపోతాయనే ఆధిపత్యకులాల నేతల భయం వల్ల జనాభా వివరాల సేకరణలో కులాలవారీగా గణాంకాలను సేకరించాలనే డిమాండ్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలివిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. అయితే ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న విషయాన్ని మరిచిపో యింది. మెజారిటీ ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుంటున్న బిజెపియేతర రాష్ట్రాలు కులాల గణన చేపట్టడానికి సిద్ధమవు తున్నాయి. ఈ నేపథ్యంలో ఒబిసి కులాల గణనకు బిజెపి వ్యతిరేకమని ప్రజలకు తెలిసిపోతోంది. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా బిజెపిపాలిత రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రూపంలో కుల సర్వే చేయడం అనివార్యంగా మారింది.*



అన్నవరపు బ్రహ్మయ్య

ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కులాల వర్గీకరణకు సంబంధించి జస్టిస్ రోహిణి కమిషన్ సమర్పిం చిన నివేదిక అమలు సాధ్యం అవుతుందా? లేక బుట్ట దాఖలవుతుందా? అనే ప్రశ్నతలెత్తుతోంది. ఒబిసి గణాంకాలు వివరాలులేకుండా రూపొందించిన నివేదికకు చట్టబద్ధత సాధ్యం అవుతుందా? ఈ నివేదిక అమలు కావాలంటే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి. జస్టిస్ రోహిణి సమర్పించిన నివేదికను తొలుత కేంద్ర కేబినెట్‌లో, ఆ తర్వాత పార్లమెంటులో ఆమోదం పొందాలి.బిసిల గణాంకాలను సేకరించడానికి ఇష్టపడని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒబిసి వర్గీకరణ నివేదికను రికార్డులకే పరిమితం చేసే ప్రమాదం కనిపిస్తోంది. జస్టిస్ రోహిణి కమిషన్ జస్టిస్ జి. రోహిణి నేతృత్వంలోని ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కులాల వర్గీకరణకు నియమించిన కమిషన్ ఎట్టకేలకు జులై 31న తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖకు సమర్పించింది. ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి. రోహిణి చైర్‌పర్సన్‌గా అక్టోబరు 2, 2017న ఏర్పాటైన కమిషన్ ఈ కమిషన్ 12 వారాల్లో నివేదిక సమర్పించాల్సి ఉన్నప్పటికీ, దఫాలవారీగా 13సార్లు గడువును పెంచారు. అయినప్పటికీ కమిషన్ వర్గీకరణకు సంబంధించి పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు సూచించలేకపోయినట్టు తెలుస్తోంది. అందుకు ప్రధాన బిసి వర్గాలకు సంబంధించి సరైన గణాంకాలు అందుబాటులో లేకపోవడమే కారణమని కమిషన్ తన నివేదికలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ జాబితాలో ఉన్న మొత్తం 2,633 ఒబిసి కులాలలో కేవలం 25 శాతం కులాల వారే 97శాతం ఉద్యోగాలు పొందినట్టుగా కమిషన్ పేర్కొంది. ఈ స్థితిలో ఒబిసి (ఇతర వెనుకబడిన కులాల)లకు సంబంధించి ప్రస్తుతం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మొత్తం 27శాతం కోటా ప్రస్తుతం జాబితాలో ఉన్న అన్నికులాలకు సమాన ఫలాలు అందేవిధంగా 1,2,3,4 సంఖ్యలతో కూడిన కేటగిరిలుగా 27 శాతం ఒబిసి రిజర్వేషన్ విభజించాలని ప్రతిపాదించారు. ఉదాహరణకి కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థల్లో ఉద్యోగాలు, సీట్లలో ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్ అమలవుతోంది.అయితే ఈ మొత్తం రిజర్వేషన్‌లో కొన్ని కులాలు మాత్రమే అత్యధిక ఫలాలను పొందుతున్నట్టు కమిషన్ గుర్తించింది. ప్రాథమిక అంచనా ప్రకారం కేటగిరి 1లో 1,674 కుల సమూహాలు, కేటగిరి 2లో అంటే కోటా నుండి ఎక్కువ ప్రయోజనం పొందని 534 కులాలు ఉండగా, 3,4 కేటగిరీలలో వరుసగా 328, 97 కులాలు ఉన్నాయి. 3,5 కేటగిరీలలో 4వ కేటగిరి వారు అత్యల్పంగా రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్న విషయాన్ని కమిషన్ గుర్తించింది. ప్రస్తుతం 27శాతం రిజర్వేషన్లలో అత్యధిక ప్రయోజనాలను పొందుతున్న కులాలను 1వ కేటగిరిగా, ఒబిసిలలో ఆధిపత్య కులాలుగా రోహిణి కమిషన్ పేర్కొంది. కమిషన్‌కు తన నివేదికలో రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ ఏ మేరకు జరిగిందో అధ్యయనం చేసింది. ఒబిసిలలో శాస్త్రీయంగా వర్గీకరణ





చేయడానికి అవసరమైన యంత్రాంగం, ప్రాతిపదిక, పద్ధతులు, ప్రమాణాలను నెలకొల్పడం, ఒబిసిలలో ఒకే విధమైన వృత్తులు కలిగిన ఉపకులాలను గుర్తించడం, వారి వారి సామాజిక, ఆర్థిక విద్యాస్థాయిలను అధ్యయనంచేసి ఆ మేరకు వేర్వేరు తరగతులుగా ఒబిసి కులాలను వర్గీకరించింది. రోహిణి కమిషన్ నివేదిక రూపొందించే సమయంలో 2018వ సంవత్సరానికి ముందు ఐదేళ్లలో నియమితులైన 1.3 లక్షల కేంద్ర ప్రభుత్వ ఒబిసి ఉద్యోగుల వివరాలను పరిశీలించింది. అలాగే మూడేళ్లలో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ వంటి విద్యాసంస్థల్లో కేంద్ర విశ్వవిద్యాలయాల్లో జరిగిన ఒబిసి అడ్మిషన్లను కూడా పరిశీలించింది. ఈ సందర్భంగా వెల్లడైన అంశాలను కూడా కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. కమిషన్ తన అధ్యయనంలో 97శాతం ఉద్యోగాలు,విద్యావకాశాలు ఒబిసిల్లోని 25 శాతం కులాలకే దక్కుతున్నాయి. ఇంకా చెప్పాలంటే కేవలం పదికులాలకు 24.95 శాతం ఉద్యోగాలు అనుభవిస్తున్నాయి.ఇదే సమయంలో దాదాపు 983 కులాలకు (37శాతం) విద్య, ఉద్యోగాల్లో కనీస ప్రాతినిధ్యం లేదు. 994కులాలకు విద్య, ఉద్యోగాల్లో కేవలం 2.68శాతం ప్రాతినిధ్యమే ఉంది. అయితే ఒబిసిల జనాభా వివరాలు లేనందున ఈవిశ్లేషణ ఏ మేరకు శాస్త్రీయమైనదన్న సందేహాలు ఉన్నాయి. ఒబిసిలకు సంబంధించిన అంశాలు సామాజిక న్యాయ మంత్రిత్వశాఖకు సంబంధించిన అంశం కావడం వల్ల కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్రపతి నుంచి కేంద్ర ప్రభుత్వం సామాజిక,న్యాయమంత్రిత్వశాఖకు చేరింది. నివేదికను ప్రభుత్వం ఇంకా బహిరంగపరచలేదు. ఈ నివేదిక సిఫార్సులు అమలు చేయడానికి ముందు చర్చలు జరపడం అవసరమని గుర్తించారు.నివేదికలోని పునర్విభజనపై రాజకీయంగా సున్నితమైన అంశాలను పరిశీలించడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని కూడా జస్టిస్ రోహిణి కమిషన్ పేర్కొంది.ఈ కమిషన్ సిఫార్సులు అమలుపై అనేక అనుమానాలు కలుగుతుంది. దానికి ప్రధాన కారణం ఒబిసిలకు సంబంధించిన గణాంకాలు కేంద్రప్రభుత్వం వద్ద లేకపోవడమే. ఒబిసిల జనగణనపై అఖిల భారత స్థాయిలో సర్వే చేపట్టడానికి వీలుగా బడ్జెట్ కేటాయించాలని 2018 డిసెంబరు 12న కేంద్రానికి కమిషన్ లేఖ రాసింది. 2019 జులై 30న కమిషన్ ప్రభుత్వానికి మరో లేఖ రాస్తూ తమ నివేదిక ముసాయిదా సిద్ధమైందని, అయితే కేంద్ర ఒబిసి జాబితాలో ఎన్నో అస్పష్టతలు ఉన్నాయని, వర్గీకరణ జరగడానికన్నా ముందే వాటిని సవరించాలని ఆ లేఖలో పేర్కొంది.ఈ లేఖలపై కేంద్రప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. ఒబిసి జనాభాపై స్పష్టత లేనప్పటికీ రోహిణి కమిషన్ చివరికి నివేదిక సమర్పించింది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తెలివిగా కులాలవారీగా గణాంకాలను సేకరించడానికి ససేమిరా అంటూనే రాష్ట్ర ప్రభుత్వాలు కులాల వివరాలు సేకరించుకోవచ్చునని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రప్రభుత్వం ప్రథమంగా బిసి కులాల గణన ప్రారంభించి పూర్తి చేసింది. ఈ సందర్భంగా కులగణన వల్ల జాతి సమైక్యత దెబ్బతింటుందంటూ కొంతమంది న్యాయస్థానాల్లో సవాలుచేశారు.అయితే ఈ సవాల్‌ను పాట్నా హైకోర్టు కొట్టివేసింది. నిజానికి జనాభా వివరాల సేకరణ సమయంలో కులాల గణాంకాలు సేకరించడం చాలా సులువైన మార్గం. కానీ కులాల వారీ గణన జరిగితే తమ అధికార పీఠాలు కదిలిపోతాయనే ఆధిపత్యకులాల నేతల భయంవల్ల జనాభా వివరాల సేకరణలో కులాలవారీగా గణాంకాలను సేకరించాలనే డిమాండ్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలివిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. అయితే ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న విషయాన్ని మరిచిపోయింది. మెజారిటీ ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుంటున్న బిజెపియేతర రాష్ట్రాలు కులాల గణన చేపట్టడానికి సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒబిసికులాల గణనకు బిజెపి వ్యతిరేకమని ప్రజలకు తెలిసిపోతోంది. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా బిజెపిపాలిత రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రూపంలో కుల సర్వే చేయడం అనివార్యంగా మారింది. ●

# ఎన్నికలపై ఓటర్లలో చైతన్యం రావాలి

**కొల్లు లక్ష్మీ నారాయణ**

ప్రజాసంక్షేమ సిద్ధాంతాలతో, విధి విధానాలలో ప్రజలను పాలించేందుకు ఎన్నో పార్టీలు ఎన్నికల్లో పోటీ పడతాయి. సుభిక్షమైన పాలనను అందించాల్సిన పార్టీలు పౌరులకు ప్రజాప్రతినిధులకు మధ్య నేడు దళారీల పాత్ర పోషిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ విధించిన పరిమితికి లోబడి దొంగ లెక్కలు చూపెడుతూ అన్యాయ, అక్రమ, దోపిడీ, వారసత్వ విధానాలతో లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న తీరు మనకు ప్రత్యక్ష నిదర్శనమే. పార్టీల వివిధ కార్యక్రమాలకు, ప్రచారాలకు, సమావేశాలకు జనసమీకరణ కీలకం. తరలింపు జనానికి ఒక్కొక్కరికి కనీసం రెండు, మూడు వందల రూపాయలే కాక మద్యం, బిర్యానీలు, తాయిలాలు పంపిణీ చేస్తుండడం బహిరంగ సత్యం. తరలింపు జనం నిజమైన ఆ పార్టీ కార్యకర్తలు కాకపోగా, ఇదే జనం మరో పార్టీ కార్యక్రమంలో ప్రత్యక్షమవటం గమనించవచ్చు. వాగ్దానం చేసినట్లు డబ్బులు, తాయిలాలను సభల ముగింపు అనంతరం పార్టీలు, అభ్యర్థులు, స్థానిక నాయకులచేత ఓటర్లకు సక్రమంగా పంపిణీ జరగనప్పుడు ఏర్పడే తగాదాలు, వివాదాలు, సంభాషణలు ప్రత్యక్ష నిదర్శనమేగాక సామాజిక మాధ్యమాల ద్వారా మనకు విదితమే. పోలింగ్‌కు మూడు, నాలుగు రోజుల ముందు ప్రతి నియోజకవర్గంలో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు తమ చేతికి మట్టి అంటకుండా పరోక్షంగా స్థానిక నాయకగణం చేత కనిష్టంగా 500 నుండి గరిష్టంగా రెండువేల రూపాయల వరకు ఓటు కోసం పంపిణీ చేస్తుండడం, తీసుకోవడం నేడు ఆనవాయితీగా మారింది. డబ్బులు, మద్యం తాయిలాల పంపిణీలో సాక్ష్యాధారాలు దొరకకుండా రాత్రికిరాత్రే తమ అక్రమ పనులు పూర్తి చేస్తున్నారు. ఒకవేళ అధికారులకు దొరికిపోయినా వారిని బతిమాలో,బెదిరించో మభ్యపెడుతున్నారు.విచ్చలవిడిగా మద్యం పంపిణీ, డబ్బులు ఖర్చుపెడుతున్న నిజాన్ని ఓటర్లే ముచ్చటించుకోవడం తెలిసిందే. సొంత పార్టీ విధివిధానాలతో, సిద్ధాంతా



లతో, జెండాలతో ఎన్నికల్లో గెలిచి అధికారం దక్కని పార్టీ అభ్యర్థులు తమ ఉనికి కోసం, పదవుల కోసం,అక్రమంగా సంపాదించిన ఆస్తుల రక్షణ కోసం అధికారం దక్కిన పార్టీలో చేరి 'పార్టీ ఫిరాయింపు'లకు పాల్పడుతున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుండటమే.డబ్బు, మద్యం, అక్రమ,అవినీతి, దోపిడీల వంటి అప్రజాస్వామ్య లక్షణాలున్న నేటి రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని మార్పుకోరే ఒక సామాన్య వ్యక్తి, ఒక ప్రజాసేవకుడు, ఒక విద్యావంతుడు, ఒక మేధావి, ఒక ప్రజాస్వామ్యవాది పోటీ చేయాలంటే భయపడే పరిస్థితి. నేటి విశృంఖల రాజకీయాలలో గెలుపు అనే మాట కలలో కూడా రాదు. ఓటర్లు ఎక్కడున్నా, ఏం చేస్తున్నా వారి దగ్గరికి వెళ్లి అలవికాని వాగ్దానాలు, ప్రలోభాలతో కాళ్లవేళ్ల పడి ఓట్లు రాబట్టుకుని గెలుస్తున్నారు. గెలిచాక గ్రామ, మండలస్థాయి నాయకులకు, కాంట్రాక్టర్లకు, వ్యాపారస్తులకు, అండబలం, కండబలం, ఉన్నవారికి మాత్రమే ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష దర్శనం ఇస్తున్నారు. బడాబాబుల పనులకే మోక్షం. ఇక జనంలోకి వస్తే మాత్రం ప్రభుత్వ ధనాన్ని వృధాగా ఖర్చుపెడుతూ మందిమార్బలం, హంగు ఆర్భాటం, వాహనశ్రేణి (కాన్వాయి) సెక్యూరిటీ గార్డ్‌లతో కండబలం, ధనబలం రాజకీయాలుగా మారిన తీరు మాత్రం ప్రజాసేవను దూరం చేసి స్వార్థం, అవినీతి, దోపిడీ, అక్రమ రాజకీయాలకు పునాది వేస్తుంది. ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని, ప్రజాసేవలో సరైన పనితీరు, బాధ్యత లేకుండా పారదర్శకతలేని అప్రజాస్వామ్య విధానాలకు పాల్పడే ప్రజాప్రతినిధులను ఐదేళ్లకి ఒకమారు ప్రజలు తమ విలువైన ఓటుద్వారా మార్చే అవకాశాన్ని ఉపయోగించుకోకపోవడం ప్రజాస్వామ్యపునాదులకు ప్రమాదకరం. తాయిలాలకు ఓటును అమ్ముకునే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను ప్రశ్నించేహక్కును కోల్పోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం.కుల,మత, వర్గాలకు తాయిలాలకు తలొగ్గి ఎంతో శక్తివంతమైన ఓటును అమ్ముకోవడం, ప్రజాసంక్షేమ పాలకులను ఎన్నుకోకపోవడం ప్రజాస్వామ్య పునాదులకే పెను ప్రమాదం. ప్రజలే అసలైన రాజ్యాంగ సంరక్షకులు, సార్వాభౌములు అన్న స్ఫూర్తితో ముందడుగు వేస్తేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పరిఢవిల్లుతుంది.

# పాత పెన్షన్ విధానం అమలు జరిగేనా?



వాసిలి సురేష్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లపై గురి పెట్టాయి. వాళ్ల డిమాండ్లను మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉద్యోగులు కూడా తమ ప్రధాన డిమాండ్ అయిన పాత పెన్షన్ విధానంపై ప్రకటన ఇప్పించుకోవాలని చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో కొంత నిరాశ నెలకొని ఉంది. సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఏ పార్టీ ఓపిఎస్‌ను మేనిఫెస్టోలో పెడుతుందో ఆ పార్టీవైపు ఉండాలని సూత్రపాయంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణా రాష్ట్రంలో దాదాపు రెండున్నర లక్షలమంది వరకు ఉన్న సిపిఎస్ ఉద్యోగుల ఓట్లు అన్ని పార్టీలకూ కీలకంగా మారుతున్నాయి. అందుకే అన్నిపార్టీలు పాతపెన్షన్ పథకం అమలు చేయాలన్న డిమాండ్లకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తామని, ఈ అంశాన్ని మేనిఫెస్టోలో చేరుస్తామని ఇదివరకే కాంగ్రెస్‌పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిఆర్‌ఎస్ కూడా సిపిఎస్ రద్దుపైన, ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలుపై కమిటీ వేసి అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టంలో ఈ విషయాన్ని చేర్చారు. దీంతో రాష్ట్రంలో బిజెపి మినహా కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలకే ఓపిఎస్ రద్దు అవకాశం ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే సిపిఎస్‌ను రద్దుచేశాయి. ఇక తమిళనాడు ఎన్‌పిఎస్ ఖాతాకు ఒక్కపైసా కూడా జమ చేయడంలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఓపిఎస్ కోసం ఉద్యోగులు చాలా ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. పాత, కొత్త అందరు ఉద్యోగులు కలిస్తే మొత్తం ఓపిఎస్ కోరుకునే వాళ్ల సంఖ్య మూడులక్షల వరకు ఉంటుంది. రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉన్న ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. సిపిఎస్ వద్దని పాత పెన్షన్ స్కీమ్‌విధానాన్నే తమకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క సిపిఎస్‌ను రద్దుచేస్తున్న రాష్ట్రాలసంఖ్యక్రమేణా పెరుగుతుండడంతో తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే





సిపిఎస్ కింద ఉన్న రెండు లక్షల మందికిపైగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు అధికార పార్టీపై ప్రభావం చూపే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేశాయి. ఇటీవల ఎన్నికలు జరిగిన కర్ణాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌నురద్దు చేస్తుండడంతో తెలంగాణలో కూడా సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు ఒత్తిడి చేస్తున్నారు.నిజానికి సిపిఎస్‌ను రద్దు చేసుకునే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం వీలుకల్పిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల ఉద్యోగుల కోసం కేంద్రం 'నేషనల్ పెన్షన్ సిస్టం (ఎన్‌పిఎస్), సిపిఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది.2004 జనవరి 1 తర్వాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్‌ను కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ వర్తింపచేసింది. ఈ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం కూడా అన్వయించుకుంటూ 2014 ఆగస్టు 23న జీవోను జారీచేసింది. దీంతో2004 సెప్టెంబరు1 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని 3.28 లక్షల మంది ఉద్యోగులు ఉండగా, సిపిఎస్ కిందే రెండు లక్షల మంది ఉద్యోగులున్నారు. అటెండర్ నుంచి గ్రూపు-1 అధికారుల వరకు సిపిఎస్ కింద ఉన్నారు. దీనిని రద్దు చేయాలంటూమొదటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. సిపిఎస్ విధానం వల్ల తమకు పాతపెన్షన్ విధానంలో ఒనగూరిన యాభైశాతం పెన్షన్, కుటుంబసభ్యులకు ముప్పైశాతం పెన్షన్ రూ.16 లక్షల గ్రాట్యూటీ, కమ్యూనికేషన్ వంటి సౌకర్యాలను ఉద్యోగులు కోల్పోతున్నారు. నిజానికి పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) కింద ఉద్యోగి పదవీ విరమణ చేయగానే ఆఖరి నెల వేతనంలో యాభైశాతం మొత్తాన్ని ప్రతినెలా పెన్షన్ కింద చెల్లిస్తారు. సిపిఎస్ కింద ఈ సౌకర్యం లేదు. ప్రస్తుతం సిపిఎస్ కింద ఉద్యోగి వేతనం, డిఏల నుంచి పదిశాతం, ప్రభుత్వం నుంచిమరో పది శాతం సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్టులో జమ చేస్తున్నారు. ఉద్యోగికి కేటాయించిన పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్‌లో ఈ సొమ్ము జమ అవుతుంది. ఉద్యోగి పదవీ విరమణ పొందే వరకు జమ అయిన మొత్తం నుంచి అరవై శాతం డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు.మిగతా నలభై శాతం డబ్బును షేర్ మార్కెట్‌లో పెడుతున్నారు. వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్‌కింద రిటైర్డు ఉద్యోగికి చెల్లిస్తున్నారు. షేర్‌మార్కెట్ నష్టాలను చవిచూస్తే అవే నష్టాల మొత్తాన్ని ఉద్యోగి డబ్బులనుంచి కట్ చేసుకుంటున్నారు.అందుకే ఈ సిపిఎస్ నష్టదాయకంగా ఉందని, దానిని రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలంటూ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేశారు. కాబట్టి తెలంగాణలో రాబోవు ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు సిపిఎస్‌ను రద్దుచేయాలి. సిపిఎస్ వల్ల ఉద్యోగులకు నష్టమే తప్ప లాభంలేదు.పాతపెన్షన్ విధానమే రిటైర్ అయిన తర్వాత అన్నం పెడుతుంది. సిపిఎస్‌ను రద్దు చేస్తే ప్రభుత్వానికి ఉద్యోగులనుంచి మరింత ఆదరణ,అభిమానాలు పెరుగుతాయి. ●

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదానీ గ్రూప్‌పై దర్యాప్తు చేపడతాం : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, అక్టోబరు18 :** బొగ్గు దిగుమతులపై ఆదానీ గ్రూపుఅధిక ధరలు కారణంగా ప్రజలపై విద్యుత్తు భారం పడుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బొగ్గు దిగుమతులపై ఆదానీ గ్రూపు అధిక ఇన్‌వాయిస్‌లతో ప్రజలు విద్యుత్తుకు ఎక్కువ చెల్లించేలా చేస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలో ప్రజలపై రూ. కోట్లభారం పడుతోందని మీడియాలో వచ్చిన కథనాన్ని ఆయన ఉదహరించారు. దీనిపై దర్యాప్తునకు ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. దీనిపై దర్యాప్తునకు ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆదానీ గ్రూప్‌పై దర్యాప్తుకు ఆదేశిస్తామన్నారు.ు ఇండోనేషియా నుంచి ఆదానీ గ్రూప్ బొగ్గు దిగుమతి చేసుకొంది. భారత్‌కు చేరేసరికి దాని ధర రెట్టింపు అవుతోంది. ఇలా అధిక ధరల కారణంగా సామాన్య ప్రజలు విద్యుత్ బిల్లులను భారీగా చెల్లించాల్సి వస్తోంది. దీంతో కొన్ని కాంగ్రెస్ పాలిత ప్రాంతాలు పేదలకు సబ్సిడీలు చెల్లించాల్సి వస్తోంద్ని ని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జర్నలిస్టు సౌమ్యవిశ్వనాథన్ హత్యాపై 15ఏళ్ల తర్వాత కీలక తీర్పు దీనిపై దర్యాప్తు చేస్తారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన రాహుల్..‘ తాము అధికారంలోకి వస్తే తప్పకుండా దర్యాప్తుకు ఆదేశిస్తాం అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించిన రాహుల్.. దర్యాప్తు జరిపి విశ్వసనీయతను నిరూపించుకోవాలని అడుగుతున్నానన్నారు. మార్కెట్ విలువకంటే ఎక్కువ ధరకు అదానీ గ్రూప్ బొగ్గు దిగుమతి చేసుకున్నట్లుకనిపిస్తోందంటూ ఫైనాన్షియల్ టైమ్స్ కథనాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావిస్తూ ఈ ఆరోపణలు చేశారు.



## సమాజ్ వాదీ నేత అజాంఖాన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష

**లక్నో, అక్టోబర్ 18 :** సమాజ్‌వాదీ పార్టీ నాయ కుడు అజాం ఖాన్, ఆయన భార్య తజన్ ఫాతి మా, కుమారుడు అబ్దుల్లా అజాంలకు యూపీ లోని రాంపూర్ కోర్టు ఏడేళ్ల శిక్షను విధించింది. 2019నాటి నకిలీ జనన ధృవీకరణ పత్రాల కేసులో ఈ ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించింది. ఎంపీ -ఎమ్మెల్యే కోర్టు న్యాయమూర్తి షోబిత్ బన్సల్ ముగ్గురు దోషులకు గరిష్టంగా ఏడేళ్ల జైలు విధిస్తూ శిక్షను ఖరారు చేశారు. నకిలీ ధ్రువపత్రాలపై బిజెపి ఎమ్మెల్యే అకాష్ సక్సెనా రాంపూర్‌లోని గంజ్ పోలీస్ స్టేషన్‌లో జనవరి 3,2019న పోలీసులకు ఫిర్యాదు చేయగా .. ఎఫ్ఐఆర్ నమోదైంది. వారి కుమారుడు అబ్దుల్లా అజాంకు రెండు నకిలీ పుట్టిన తేదీ సర్టిఫికేట్‌లు పొందేందుకు అజాం ఖాన్, ఆయన భార్య తజీన్ ఫాతిమా సహాయం చేశారని సక్సెనా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక సర్టిఫికెట్ లక్నోనుంచి కాగా మరొకటి రాంపూర్ నుంచి పొందినట్లు ఫిర్యాదులో స్పష్టం చేశారు. ‘ కోర్టుతీర్పు తర్వాత, ముగ్గురిని జ్యుడీషల్ కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు నుండే దోషులను జైలుకు తరలించార్ను. అని ప్రాసిక్యూషన్ తరఫున వాదిస్తున్న మాజీ జిల్లా ప్రభుత్వ న్యాయవాది అరుణ్ ప్రకాష్ సక్సెనా అన్నారు.

## గగన్‌యాన్ ప్రయోగానికి ముందుగా కీలక పరిశోధన

### - షార్ నుంచి క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగానికి సర్వంసిద్ధం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 18 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు ముందస్తుగా అన్ని పరిశోధనలు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే నింగిలో హెలికాప్టర్ ద్వారా పారాచూట్ల పరిశోధన, సముద్రంలోకి పరికరాలు చేర్చడం, క్షేమంగా భూమికి తీసుకురావడం వంటి పరిశోధనలు కొన్ని నెలలుగా పూర్తి చేశారు. ఇద్దరికి పైగా వ్యోమగాములకు శిక్షణ ఇచ్చారు. అంతరిక్షంలోకి మనుషులకు ముందుగా రోబోను ప్రయోగించడానికి రూపకల్పన చేశారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే నింగి నీరు నేలలలో ఒకేసారి క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగాన్ని ప్రస్తుతం శ్రీహరికోట నుంచి చేపడుతున్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ డి-1 పేరుతో దీన్ని రూపొందించారు. ఇప్పటిదాకా జరిగిన గగన్‌యాన్ పరీక్షలు, పరిశోధనలు ఒక ఎత్తు కాగా, ఈ ప్రయోగం మరో ఎత్తు. అందుకే దీనిని అత్యంత క్లిష్టమైనదిగా ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా జీఎస్ఎల్‌వి తరహా రాకెట్లలో క్రింది భాగంలో ఉపయోగించే నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లలో ఒక దాని సైజులో ఈ రాకెట్‌ను రూపొందించారు. ఎల్‌పోర్టీగా పిలిచే ఈ బూస్టర్‌లో 44 టన్నుల ద్రవ ఇంధనం నింపారు. ఈ రాకెట్ ద్వారా క్రూమాడ్యూల్ పరికరాన్ని 16.9 కిలోమీటర్ల దూరం అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. అక్కడ నుంచి పారాచూట్ల సహాయంతో ఈ పరికరం సముద్రంలో పడుతుంది.

## పాక్‌లో ఆర్థిక సంక్షోభం - 48 విమానాలు రద్దు

**ఇస్లామాబాద్, అక్టోబరు 18:** పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకి మరింత దిగజారిపోతోంది. తాజాగా ఇంధనం లేని కారణంగా పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (పిఐఎ) 48 జాతీయ, అంతర్జాతీయ విమానాలను నిలిపివేయాల్సి వచ్చింది. ఇంధనం పరిమితంగా ఉండడం వల్ల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది, కొన్ని విమాన సర్వీసులను రీషెడూనయల్ కూడా చేశామని పిఐఎ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకూ మొత్తం 13 దేశీయ, 11 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు చేసినట్లు చెప్పారు. అలాగే 12 విమానాలను షెడ్యూల్ మార్చామని అన్నారు. రద్దు చేసిన విమానాలకు సంబంధించిన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందే పిఐఎ కస్టమర్ కేర్‌ను సంప్రదించాలని కోరారు. బుధవారం మరో 16 విమానాలను రద్దు చేశామని, మరికొన్ని ఆలస్యం కానున్నాయని చెప్పారు. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రభుత్వ చమురు సంస్థ (పిఎస్ఒ) పిఐఎకు ఇంధన సరఫరా నిలిపివేయడంతో ఈ సంక్షోభం తలెత్తినట్లు తెలిసింది. దీంతో పిఐఎకు ఇంధన కొరత ఏర్పడింది. మరోవైపు రుణభారం పెరిగిపోతున్న నేపథ్యంలో పిఐఎను ప్రైవేట్ పరం చేసేందుకూ ఆలోచనలు నడుస్తున్నాయి.

## బెంగళూరు పబ్‌లో భారీ అగ్నిప్రమాదం

**బెంగుళూరు, అక్టోబరు 18 :** బెంగళూరులోని ఓ పబ్ మంటల్లో చిక్కుకుంది. ఈ దృష్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలోని ఓ పబ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే.. కోరమంగళ ప్రాంతంలోని ఓ నాలుగు అంతస్తుల భవనంలో నిర్వహిస్తున్న పబ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇదే భవనంలో జిమ్, కార్ల షోరూం సైతం ఉన్నాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సుమారు ఆరు ఫఃరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి మంటలు చాలా వరకు అదుపులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి సంబం ధించిన దృష్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఓ వ్యక్తి భవనం టెర్రస్‌పై నుంచి కిందికిదూకాడు.

# గాజా ఆసుపత్రిపై దాడి ఉగ్రవాదుల పనే ఆధారాలున్నాయంటున్న ఇజ్రాయెల్

**జెరూసలెం, అక్టోబరు 18:** గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ దాడులు చేసిందన్న పాలస్తీనా ఆరోపణలను ఇజ్రాయెల్ సైన్యం ఖండించింది. దాడి చేసింది తాము కాదని స్పష్టం చేసింది. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ మిలిటరీ గ్రూప్ రాకెట్ మిస్‌ఫైర్ అయి ఆసుపత్రిపై పడిందని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా విడుదల చేసింది. ఆసుపత్రి దాడిపై తీవ్రంగా



ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు స్పందించింది. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ మిలిటరీ గ్రూప్ హమాస్‌తో కలిసి మిత్ర కూటమిగా పనిచేస్తోంది. హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం మంగళవారం భీకర రూపం సంతరించుకుంది. సెంట్రల్ గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ జరిపిన భారీ వైమానిక దాడిలో ఏకంగా 500 మంది ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే దాడిని ఇజ్రాయెల్ ధృవీకరించలేదు. హమాస్ దళాలకు చెందిన రాకెట్ దాడుల్లోనే ఆసుపత్రి కూలిపోయిందని స్పష్టం చేసింది. అక్టోబరు 7న హమాస్ దళాలు ఇజ్రాయెల్‌లో నోవా ఫెస్టివల్‌పై దాడులు ప్రారంభించాయి. అకస్మాత్తుగా జరిగిన ఈ దాడుల నుంచితేరుకుని ఇజ్రాయెల్ హమాస్ దళాలపై తిరగబడింది. హమాస్ అంతమే లక్ష్యంగా మెరుపుదాడులు చేస్తోంది. ఇరుపక్షాల వైపు దాడుల్లో ఇజ్రాయెల్‌లో సైనికులు, మహిళలు, చిన్నారులతో సహా 1,400 మందికిపైగా జనం మరణించారు. హమాస్ దళాల చేతికి దాదాపు 200 మంది ఇజ్రాయెల్ పౌరులు బందీలుగా చిక్కారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచం తెలుసుకోవాలి. గాజాలోని అనాగరిక ఉగ్ర మూకలే, అక్కడి ఆసుపత్రిపై దాడి చేశాయి. ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) కాదు. మా పిల్లలను అతి దారుణంగా హత్య చేసిన ఆ ఉగ్రవాదులు ఇప్పుడు వారి పిల్లలను కూడా చంపేస్తున్నారు’ అని నెతన్యాహు ఆరోపించారు. అటు ‘ఇజ్రాయెల్ డిఫెన్స ఫోర్సెస్’ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. ఆసుపత్రి సమీపంలో పిఐజె మిలిటెంట్లు ప్రయోగించిన రాకెట్ గురితప్పి ఆసుపత్రిలో పేలుడు సంభవించిందని పేర్కొంది.

ఇదిలా ఉండగా, ఆసుపత్రిలో పేలుడు ఘటనపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలియగానే తాను జోర్డాన్ రాజు అబ్దుల్లా 2, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడినట్లు తెలిపారు. మరోవైపు ఈ దాడి నేపథ్యంలో బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దయింది. జోర్డాన్‌లో ఆయన అబ్దుల్లాతో పాటు ఈజిప్టు ప్రధాని ఎల్-సిసి, పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తదితరులతో భేటీ కావాల్సి ఉండగా, ఆ సమావేశం రద్దయినట్లు జోర్డాన్ విదేశాంగ మంత్రి తెలిపారు. ఇందుకు గల కారణాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. మరోవైపు బైడెన్ ఇప్పటికే ఇజ్రాయెల్ పర్యటన నిమిత్తం బయల్దేరారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కూడా ఈ వారం ఇజ్రాయెల్‌లో పరనయటించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెలువడ్డాయి.

### 4.30 గంటలు డోర్ పట్టుకునే ఉన్నాం:

హమాస్ దాడిని ప్రత్యక్షంగా చూసిన కేరళ మహిళ తిరువనంతపురం, అక్టోబరు 18: కేరళకు చెందిన సబిత, మీరా మోహన్ ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్లుగా పనిచేస్తున్నారు. ఇటీవల గాజా సరిహద్దుల్లోని నీర్ ఓజ్ అనే కిబుట్జ్‌లోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి నరమేధానికి పాల్పడిన సమయంలో వారు అక్కడే విధి నిర్వహణలో ఉన్నారు. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి వారు ఓ వృద్ధురాలిని హమాస్ దాడి నుంచి కాపాడగలిగారు. వారి ధైర్యాన్ని అభినందిస్తూ భారత్‌లోని ఇజ్రాయెల్ ఎంబసి తాజాగా తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ విడియోను పోస్ట్ చేసింది. ఆనాడు వారు ఎదుర్కొన్న భయానక అనుభవాన్ని సబిత ఆ విడియోలో గుర్తుచేసుకున్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నేను మూడేళ్లుగా పనిచేస్తున్నా. ఎఎల్ఎస్ వ్యాధితో బాధపడుతున్న రాహేల్‌కు నేను, మీరా మోహన్ కేర్‌గివర్లుగా ఉన్నాం. ఆ రోజు అక్టోబరు 7న నేను నైట్ డ్యూటీలో ఉన్నాం. ఉదయం 6.30 గంటలకు వెళ్లిపోవాల్సింది. సరిగ్గా అదే సమయంలో మాకు సైరన్లు వినిపించాయి. వెంటనే రహేల్‌ను తీసుకుని మేం సేఫ్టీ గదుల్లోకి పరిగెత్తాం. సైరన్ల మోత ఆగట్లేదు. బయట ఏం జరుగుతుందో తెలియదు. అప్పుడు రహేల్ కుమార్తె మాకు ఫోన్ చేసి,‘ పరిస్థితి చేయి దాటిపోయింది. ముందు, వెనుక డోర్లు లాక్ చేసుకోండి’ అని చెప్పారు. ‘ వెంటనే మేం తలుపులు లాక్ చేసుకున్నాం. ఉదయం 7.30గంటల సమయంలో ఉగ్రవాదులు మా ఇంట్లోకి చొరబడ్డారు. మేము ఉన్న గది తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. మాకేం చేయలో అర్థం కాలేదు. మళ్లీ రహేల్ కుమార్తెకు ఫోన్ చేశాం.‘ డోర్‌ను గట్టిగా పట్టుకోండి. వదిలిపెట్టొద్దు’ అని ఆమె చెప్పారు. మేం అలాగే చేశాం. గ్రిప్ పోకుండా ఉండేందుకు చెప్పులను కూడా తీసేశాం. బయట నుంచి ఉగ్రవాదులు మా గది తలుపు బద్దలుకొట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. తుపాకీతో కాల్పులు కూడా జరిపారు’ అని తెలిపారు.

‘ దాదాపు నాలుగున్నర గంటల పాటు మేం ఆ డోర్‌ను గట్టిగా పట్టుకునే ఉన్నాం. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో మళ్లీ కాల్పుల చప్పుడు వినిపించింది. అప్పుడు షెములిక్ (ఆ ఇంటి యజమాని) వచ్చి ఇజ్రాయెల్ సైన్యం వచ్చిందని చెప్పారు. ఆయన బయటకెళ్లి చూసే సరికి అంతా ధ్వంసమై కనిపించింది. మా ఇంట్లో ఉగ్రవాదులు అన్ని దోచుకెళ్లారు. మీరా పాస్‌పోర్ట్, నా ఎమర్జెన్సీ బ్యాగ్‌ను కూడా తీసుకెళ్లారు’.‘ సాధారణంగా సరిహద్దుల్లో ఉండే మాకు క్షిపణులు పడినప్పుడు సేఫ్టీ గదుల్లోకి వెళ్లి, పరిస్థితులు సద్దుమణిగా బయటకు రావడం అలవాటే. అప్పుడు మా ఎమర్జెన్సీ బ్యాగులు తీసుకుని వెళ్తాం. అందులో మా డాక్యుమెంట్లన్నీ ఉంటాయి. కానీ ఇలాంటి ఉగ్రదాడిని మేం ఊహించలేదు.

### గాజాపై వైమానిక దాడులు ఆపితే..బందీల విడుదల..

ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేసి కొందరు పౌరులను బందీలుగా పట్టుకెళ్లిన హమాస్ గ్రూప్, ఇప్పుడు వారిని విడిచిపెట్టేందుకు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇందుకోసం ఇజ్రాయెల్‌కు షరతు విధించినట్లు సమాచారం. గాజాలో బాంబు దాడులు ఆపితే బందీలందరినీ విడిచిపెట్టేస్తామని హమాస్ సీనియర్ అధికారి ఒకరు చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. గాజాలో ఇజ్రాయెల్ బల గాలు తమ సైనిక దురాక్రమణ, వైమానిక దాడు లను నిలిపివేస్తే, గంటలోనే మా వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులను విడిచిపెడతాం. ప్రస్తుతం వారిని విడిచిపెట్టేందుకు సురక్షిత ప్రదేశం లేదు’ అని హమాస్ సీనియర్ అధికారి చెప్పినట్లు కథనం పేర్కొంది.


DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-1
3rd Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, AT HYDERABAD.

O.A. No. 219 OF 2023

Union Bank Of India,
VS
Mr. Palnati Phani Kumar and others ...Defendants.

**SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION.**

To
**1) Mrs. Gorepati Lakshmi,** W/o. Subba Rao, Female, aged 36 years, # 1-22, Church Road, Utasamudram Village, Chintha lapudi Mandal, West Godawari District- 534460.
**2) Mr. Gorepati Subba Rao,** S/o. Venkateswara Rao, Male, aged 39 years, # 1-22, Church Road, Utasamudram Village, Chintha lapudi Mandal, West Godawari District- 534460.
**3) Mr. Yerramsetty Veda Raju,** S/o. Madhava Rao, Male, Aged 33 Years, # 2-82, Makkina varigudem Village, T.Narasa puram Mandal, West Godavari District-534456, Andhra Pradesh. ...

Whereas, O.A. No.219 of 2023 is listed before Registrar, DRT-I On : 13-10-2023. Whereas the Honourable Tribunal is pleased to issue summons/ notice, through paper publication, on the said Application U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of **Rs.43,19,068/-, (Rupees Forty Three Lakh Nineteen Thousand Sixty Eight only).** In accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under :

i. To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted.
ii. To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application.
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties.
iv. You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal.
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.

You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-I, On 13-11-2023 at 10-30 A.M, failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **13th Day of October 2023.**
(By order of the Tribunal)

***Registrar***
***Debts Recovery Tribunal-1***
***Hyderabad***




## ఇజ్రాయెల్ నుంచి భారత్ చేరిన ఐదో విమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు చేపట్టిన ఆపరేషన్ అజయ్ నిర్విరామంగా కొనసాగుతోంది. తాజాగా 286 మందితో కూడిన మరో విమానం భారత్ చేరుకుంది. ఇందులో 18 మంది నేపాలీలు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. భారత్ తిరిగి వచ్చిన వారు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్న దృశ్యాలను కూడా షేర్ చేశారు. ఇజ్రాయెల్ నుంచి భారతీయలను స్వదేశానికి తీసుకురావడానికి ఎ340 విమానం ఆదివారం టెక్ అవీవ్ నగరానికి చేరుకోగానే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఆ విమానాన్ని జోర్డాన్‌కు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. ఫలితంగా సోమవారం రావాల్సిన విమానం మంగళవారం 286 మందితో ఢిల్లీ చేరుకుంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వల్ల ఇటు ఇజ్రాయెల్, అటు పాలస్తీనాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధంతో అంతర్జాతీయ విమాన రాకపోకలు కూడా బంద్ అయ్యాయి. దీంతో స్వదేశానికి భారతీయులను సురక్షితంగా తీసుకురావడానికి కేంద్రం ఆపరేషన్ అజయ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే నాలుగు విమానాల్లో సుమారు 900కుపైగా మందిని భారత్‌కు తరలించారు. తాజాగా ఐదో విమానం చేరుకుంది.

# గాజా శరణార్థులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాం :స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్

**ఎడిన్‌బర్గ్, అక్టోబరు 18:** యుద్ధం వల్ల తీవ్రంగా నష్టపోతున్న గాజా ప్రజలకు ఆశ్రయం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్ హమ్జా యూసఫ్ అన్నారు. యూసఫ్ అత్తమామలు గాజాలోనే చిక్కుకుపోయారు. ఆయన బంధువుల్లోని ఓ రెండేళ్ల చిన్నారి యుద్ధం కారణంగా గాయపడింది. ఈ నేపథ్యంలో యూసఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి చికిత్స చేయాలి? వైద్యం అందకపోతే చనిపోతారని తెలిసి కూడా ఎవరిని వదిలేయాలో తేల్చుకోలేని దిక్కుతోచని స్థితిలో గాజా వైద్యులున్నారని చెప్పారు. గాజా శరణార్థుల గురించి మాట్లాడుతూ సిరియా, ఉక్రెయిన్ ఇతర దేశాల నుంచి చాలా మందిని మనం ఆహ్వానించాం. మళ్లీ మనం ఆ పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ భీకర దాడుల్లో చిక్కుకున్న వారికి భద్రత, ఆశ్రయం కల్పించేందుకు యూకెలోని మొదటి ప్రాంతంలో స్కాట్లాండ్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. గాజాలో నిరాశ్రయులైన పది లక్షల మందిని ఆదుకునేందుకు ప్రపంచవ్యాప్త శరణార్థుల కార్యక్రమానికి అంతర్జాతీయ సమాజం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. యూకె ప్రభుత్వం అత్యవసరంగా రెండు చర్యలు తీసుకోవాలని కోరారు. ముందుగా గాజాలో ఉన్నవారికోసం శరణార్థుల పునరావాస పథకాన్ని రూపొందించాలి. గాజాలో గాయపడిన పౌరులను వైద్య చికిత్స నిమిత్తం తరలించే కార్యక్రమానికి మద్దతివ్వాలని కోరారు. ఒకవేళ ఇది కార్యరూపం దాల్చితే స్కాట్లాండ్ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. క్షతగాత్రులైన గాజా పురుషులు, స్త్రీలు, చిన్నారులకు తమ ఆసుపత్రుల్లో చికిత్స అందచేస్తామని పేర్కొన్నారు. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని మినిస్టర్ హమ్జా యూసఫ్ వ్యాఖ్యానించారు. మా బావ గాజాలో వైద్యుడు. ఆయనతో ఫోన్‌లో మాట్లాడినప్పుడు అక్కడ జరుగుతున్న మారణహోమాన్ని వివరించారు.



సరిపడా మందులు, వైద్యులు, నర్సులు లేకుండానే అక్కడి ఆసుపత్రుల్లో చికిత్స కొనసాగుతోందని చెప్పారు. ఎవరికి చికిత్స అందించాలో చనిపోయినా ఫర్వాలేదని ఎవరిని వదిలేయాలో వారు తేల్చుకోవాలేకపోతున్నారని చెప్పారు. ఈ ఆధునిక యుగంలో అలాంటి పరిస్థితులను రానివ్వకూడన్నారు. హమ్జాయూసఫ్ స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్‌గా కొనసాగుతున్నారు. అంటే మంత్రివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు. ఇది ప్రధానమంత్రి పదవికి సమానంగా ఉంటుంది. ఇజ్రాయలల్, హమాస్ యుద్ధం కారణంగా ఆయన అత్తమామలు గాజాలో చిక్కుకుపోయారు. అక్కడ వారికి సరిపడా ఆహారం, నీరు అందం లేదు. ఆ ప్రాంతాన్ని వీడకపోతే వారు చనిపోతారని ఇజ్రాయెల్ డ్రోన్ దాడిలో తన సోదరుడి రెండేళ్ల చిన్నారి గాయపడ్డాడని యూసఫ్ సతీమణి చెప్పారు.

## యుద్ధం వేళ మాలాలా రూ.2.5 కోట్ల సాయం

**న్యూఢిల్లీ, అక్టోబర్18:** గాజా ఆసుపత్రిపై రాకెట్ దాడి జరగడం పట్ల నోబెల్ పురస్కార గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ విచారం వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకునేందుకు తన వంతుగా రూ.2.5 కోట్ల సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేవారు. గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిపై జరిగిన బాంబుదాడిచూసి భయపడ్డాను. ఆ చర్యను ఖండిస్తున్నాను. ఇజ్రాయోల్, పాలస్తీనా ప్రపంచవ్యాప్తంగా శాంతినెలకొనాలని కోరుకుంటున్న వారితో నేను గొంతుకలుపుతున్నాను. సామూహిక శిక్ష పరిష్కారం కాదు. గాజాలో నివసిస్తున్న జనాభాలో సగం మంది 18 సంవత్సరాలలోపు వయసున్నవారే. వారు తమ జీవితంతాంతం బాంబు దాడుల మధ్య ఉండకూదని అందులో పేర్కొన్నారు. గాజాకు మానవతా సాయం అందేందుకు సహకరించాలని ఆమె ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంక్షోభం వేళ పాలస్తీనా ప్రజలకు సాయం చేస్తున్న మూడు స్వచ్ఛంద సంస్థలకు 3 లక్షల డాలర్లు విరాళంగా అందచేస్తున్నట్లు ప్రకటించారు. అలాంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రజలు విరాళాలిచ్చి ఆదుకోవాలని మలాలా పిలుపునిచ్చారు. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుని, శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిపై దాడి జరగడాన్ని ఇప్పటికే పలువురు ప్రముఖులు ఖండించారు. పేలుడు ఘటనపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుత సంఘర్షణలో పౌరుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటితో సంబంధం ఉన్నవారు బాధ్యత వహించాలని భారత ప్రధాని వ్యాఖ్యానించారు. రష్యా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఈ దాడిని ఖండించాయి. ఈ దారుణానికి ఇజ్రాయెల్ వైమానిక దాడులే కారణమని హమాస్ ఆరోపించగా దాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఖండించారు. అది ఉగ్రమూకల దుశ్చర్యే అని దుయ్యబట్టారు. వారు ప్రయోగించిన రాకెట్ గురి తప్పి ఆ ప్రమాదం చోటు చేసుకుందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికారి చెప్పారు.

# ఒకేసారి 6 ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపుల కలకలం

**పారిస్, అక్టోబర్ 18 :** ఇజ్రాయిల్- హమాస్ యుద్ధవేళ.. ఫ్రాన్స్‌లో ఉద్రిక్త ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా పలు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. ఫ్రాన్స్‌లో ఒకేసారి పలు విమానాశ్రయాలకు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఆయా ఎయిర్‌పోర్టులను ఖాళీ చేయించిన అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయిల్- హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతొన్న వెకళ బెదిరింపులు రావడం గమనార్హం. ఫ్రాన్స్‌లో లిల్లె ఎయిర్‌పోర్టుకు తొలుత బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో భద్రతా సిబ్బంది విమానాశ్రయాన్ని ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే బ్యూవైస్ టోలౌస్,నైస్ లియాన్, నాంటెస్ ఎయిర్‌పోర్టులకు కూడా ఈ తరహా బెదిరింపులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్తగా ఆ విమానాశ్రయాలను ఖాళీ చేయించారు. ఏం జరుగుతుందో అర్థంగాక ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాగా.. నైస్ ఎయిర్‌పోర్టులో ఓ అనుమానస్పద బ్యాగుకూడా కనిపించినట్లు ఆ విమానాశ్రయం తమ ఎక్స్ ట్విటర్ ఖాతాలో వెల్లడించింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు సాధారణస్థితికి వచ్చినట్లు పేర్కొంది. మరోవైపు లిల్లె ఎయిర్‌పోర్టులోనూ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతోనూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్ -హమాస్ పోరు తర్వాత నుంచి ఫ్రాన్స్‌లో ఉద్రిక్తత ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల ఓ స్కూల్‌లో దుండగుడు చొరబడి ఓ టీచర్‌ను అతి దారుణంగా చంపిన విషయం తెలిసిందే. దీంతో ఫ్రాన్స్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రముఖ పర్యాటక ప్రాంతంల్లో భద్రతా బలగాలను మోహరించారు.



# పదేళ్లలో 42 భేటీలు.. పుతిన్‌తో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్!

**బీజింగ్, అక్టోబరు 18:** ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య సన్నిహిత రాజకీయ సమన్వయం, విశ్వాసం అవసరమని రష్యాయ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన, అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చట్టాలను కాపాడేందుకు సంయుక్త కృషికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. చైనా పర్యటనలో ఉన్న పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చల సమయంలో ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ కార్యక్రమం ప్రారంభించిన పదేళ్లయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఐ పనితీరును ఆయన కొనియాడారు. అనంతరం జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన ఆయన, ప్రస్తుతం నెలకొన్న ఇబ్బందికర పరిస్థితుల్లో సన్నిహిత విదేశీ విధాన సమన్వయం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే దీన్ని కొనసాగిస్తున్నామన్న ఆయన, వీటన్నింటిపై సుదీర్ఘ చర్చలు జరుపుతామన్నారు. షీ జిన్‌పింగ్ మాట్లాడుతూ, పుతిన్, తాను గడచిన 10యేళ్లలో 42 సార్లు సమావేశమయ్యామని గుర్తుచేశారు. ఇరుదేశాల మధ్య మంచి సంబంధాలను ఏర్పరచడంతో పాటు వ్యక్తిగతంలోనూ మంచి స్నేహితులమయ్యామని తెలిపారు.

## రాకెట్ గురితప్పే పేలుడు..

### అల్ అహ్లీ ఆసుపత్రి ఘటనపై ఐడిఎఫ్ ప్రతినిధి!

**జెరూసలెం, అక్టోబరు 18 :** గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిపై దాడిని తమ పని కాదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. ఈ మేరకు సాక్ష్యాలను ట్విటర్‌లో అందుబాటులోకి తెచ్చింది. వీటిలో వీడియోలు, ఆడియో రికార్డింగ్‌లు వంటివి కూడా ఉన్నాయి. గాజా ఆసుపనరతిపై దాడికి వాడిన మందుగుండు యుద్ధ విమానాలు ప్రయోగించేదిలేదని ఐడీఎఫ్ ప్రతినిధి వెల్లడించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 340 టు 341/ఎటిఓ/2023-24 తేది: 16.10.2023
ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం పరిధిలోని 2 పనులు చేయుటకుగాను అంచనా విలువ : రూ.25.00 లక్షలతో టెండర్లు కోరడమైనది. ఎంపిలాడ్స్ గ్రాంట్. టెండరు తీసుకొను ఆఖరి తేది: 28.10.2023, మ.3గం. వరకు. తదుపరి వివరాలు : www.apeprocurement.gov.in. ఫోన్ నెం. 8074658111.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.No. 11290/CL/Advt/1/1/2022-23 తేదీ: 18.10.2023




## శ్రీ లక్ష్మిదేవిగా దర్శనమిచ్చిన స్టేషన్ రోడ్ మహాలక్ష్మీ అమ్మవారు

మండవల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త) మండవల్లి రైల్వే స్టేషన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు దసరా శరన్నవరాత్రులలో మహాలక్ష్మి అమ్మవారు 4వ రోజు శ్రీ లక్ష్మీ దేవిగా దర్శనం ఇచ్చారు. ఉదయం గ్రామస్తులు జొన్న సుబ్రహ్మణ్యం, గొల్లమ్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులను ఆకర్షించే విధంగా




కరెన్సీ నోట్లతో మహిళలు అమ్మవారిని అలంకరించడం విశేషంగా మారింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## కరుణించు తల్లి కామాక్షి దేవి



నరసాపురం ప్రభాతవార్త : పట్టణంలోని బులియన్ మార్కెట్ వీధిలో కామాక్షి దేవి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిషేకాలు జరుపుతున్నారు .శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ పూజ జరుగుతుంది. విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కామాక్షి దేవి ఉత్సవ కమిటీ కార్యక్రమాలను నిర్విఘ్నంగా జరుపుతున్నారు.




# పొరపాట్లకు తావు ఇవ్వద్దు

- శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం .
- యాజమాన్య ఆస్తి ధ్రువ పత్రం ప్రయోజనాలను వివరించాలి...
- రీ సర్వే స్టీరింగ్ కమిటీ చైర్మన్ .. అజయ కల్లాం
- చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ.. జి.సాయి ప్రసాద్








తాడేపల్లిగూడెం. ప్రభాతవార్త : బుధవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం రీ సర్వే పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీ సర్వే స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజయ కలాం, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ సంయుక్తంగా పాల్గొని సంబంధిత అధికారులు, సిబ్బందికి రీ సర్వేపై పూర్తి అవగాహన కలగజేసారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో భూ సర్వే ఖచ్చితమైన నిబంధనలను పాటించాలన్నారు. ప్రభుత్వ స్థలాలు కానీ వాటికి మాత్రమే భూహక్కు పత్రాలను జారీ చేయాలన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నాటికి హక్కు దారులకు లేదా రిజిస్టర్ పత్రాలను సమర్పించిన వారికి భూ హక్కు పత్రాలను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. భూ యజమానులకు తప్పక నోటీసులు జారీ చేయాలన్నారు. అందుబాటులో లేని గృహ యజమానుల ఇంటికి నోటీసును అంటించి రికార్డు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ప్లానింగ్, డిజిటల్ రెవిన్యూ సెక్రటరీలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. రీ సర్వే స్టీరింగ్ కమిటీ చైర్మన్ అజయ కల్లాం మాట్లాడుతూ వందేళ్ల తర్వాత భూముల సమగ్ర సర్వే జరుగుచున్నదని, 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు– భూ రక్ష' పథకాన్ని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణములో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించడం జరిగిందన్నారు. భూ యజమానులకు భూహక్కు పత్రాల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. అనుమానాలకు తావులేని విధంగా భూ సర్వే ను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల కోసం భూ పక్కు పత్రాలు అత్యంత ముఖ్యమైనమన్నారు. యజమాని రుణం పొందాలన్నా, క్రయవిక్రయాలు చేయాలన్న భూ హక్కు పత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో రిజిస్టర్ డాక్యుమెంట్లు మనుగడ తగ్గుతుందని, భూ హక్కు పత్రం తప్పనిసరి అవుతుందన్నారు. ఈ సమావేశంలో కమిషరు %ం% డైరెక్టరు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ బి.కోటేశ్వరరావు, ఏపి రీ సర్వే ప్రత్యేక అధికారి బి.సుబ్బారావు, జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె. చెన్నయ్య, పురపాలక సంఘం కమిషనరు డా.పి శామ్యూల్, జిల్లా సర్వే అధికారి కె జాషువా, తాడేపల్లిగూడెం ఇంచార్చి తహశీల్దారు జివి శేషగిరి, సచివాలయం కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


## మహాలక్ష్మి గా కామాక్షి అమ్మవారు ...



తణుకు అక్టోబర్ 18( ప్రభాత వార్త ):పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం లో కామాక్షమ్మ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు . ఉదయం హోసిని పూజలు నిర్వహించారు .అనంతరం ప్రసాద వితరణ జరిపారు. శరన్నవరాత్రి కార్యక్రమాలుపట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాగమల్లి సాంబశివరావు , ఆలయ కమిటీ చైర్మన్ పొడుగు రామాచారి , వైస్ చైర్మన్ కొవ్వెూజు రామకృష్ణ ధవలేశ్వరపు సుబ్బారావు ,ఆలయ ధర్మకర్తలు కోరుమిల్లిసుబ్బారావు , గొల్తి సత్తిబాబు, రీసు కన్నయ్య ,పేరూరు మోహన్, చిప్పాడ ధర్మారావు, వెండి శ్రీను ,షీలామంతుల వెంకట అప్పలరాజు, స్వర్ణకార సంఘ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. పైడిపర్రు పైడిపర్రు శివాలయం లో గల భద్రకాళి పీఠము నుండి గురు భవాని గంధం నరసింహారావు ఆధ్వర్యంలో జ్యోతులు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీలు, భక్తులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి అవతారంలో కుంకుళ్లమ్మతల్లీ




ద్వారకా తిరుమల ప్రభాతవార్త : దసరా ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మహాలక్ష్మి అమ్మవారిగా దర్శనమిచ్చిన శ్రీ కుంకుళ్లమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీర్చుతూ మహాలక్ష్మి గా వర్ధిల్లుతూ ఎవరింట్లోనైతే ఆ తల్లి కాలు పెడుతుందో సిరిసంపదలతో ఎల్లవేళలా భక్తులుగాలని మనసారా లక్ష్మిని ప్రసాదించాలని ఆ తల్లి కృపా కటాక్షానికి నోచుకోవాలని భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్యాలు అర్పించారు.

## మహాలక్ష్మి దేవిగా విజయ ఛాముండేశ్వరీ దేవి

అత్తిలి – అక్టోబర్ 18( ప్రభాత వార్త ):అత్తిలి లో గల స్వయంభు విజయ చాముండేశ్వరి దేవి ఆలయం లో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణ లో దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కందుల సత్యనారాయణ నేతృత్వంలో ఆలయ అర్చకులు కలగ కృష్ణవంశీ శర్మ ఆధ్వర్యంలో పంచ లోహ ఉత్సవమూర్తికి పంచామృతాలతో అభిషేకం, కుంకుమ అర్చనలు నిర్వహించారు.టీటీడీ కల్యాణ మండపం వద్ద గల కనకదుర్గమ్మ అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణ లో దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కాకర్ల త్రిమూర్తులు , అర్చకుడు నాగ



సురేష్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిపారు .రామన్న పేటలో గల ఐశ్వర్య దుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు .

# జనానికి రక్ష జగనన్న సురక్ష





నరసాపురం అక్టోబర్18ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో నరసాపురం పురపాలక సంఘం పరిధిలో 36,844 మందికి వైద్యం పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం పురపాలక సంఘం పరిధిలో కోట వద్దపాలెం (కొండాలమ్మగుడి)సచివాలయం దగ్గర 8,9, వార్డులకు సంబంధించి జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ గత నెల 30.9.23 తేదీన లెనిన్ హై స్కూల్ వద్ద, 6.10.23, తేదీన కస్తూరిబా గాంధీ హై స్కూల్ వద్ద,13.10.23 తేదీన టైలర్ హై స్కూల్ వద్ద, 16.10.23 తేదీన వలవల వారి వీధి సచివాలయం వద్ద, ,17.10.23 తేదీన వీవర్స్ కాలనీ ప్రైమరీ స్కూలు వద్ద 18.10.23 న కోటవద్ద పాలెం (కొండాలమ్మ గుడి) సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులును ఆరు ప్రాంతాల్లో నిర్వహించి పట్టణమంతా కవరు చేయటం జరిగిందని ఆయన అన్నారు. పురపాలక సంఘం పరిధిలో 18,860 కుటుంబాలకు 53,607 జనాభాకు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వాలంటరీలు, ఇంటింటికి



వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 36,844 మందికి శిబిరాల లో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎక్కడా నయం కాని రోగములకు కార్పొరేట్ హాస్పిటల్స్ కు ప్రిఫర్ చేసి పూర్తి ఆరోగ్యవంతులుగా కోలుకునేలా చేసి అక్కడ అయిన ఖర్చు



అంతా కూడా ప్రభుత్వమే బరిస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పొంది డిశ్చార్జ్ అయిన తర్వాత విశ్రాంతి సమయంలో జీవన ఉపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందుకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అత్యవసర సమయాల్లో 108 సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఆరోగ్య మిత్ర ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను తెలుసుకుని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బర్రె శ్రీ వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ,కౌన్సిలర్లు బర్రె జయరాజు చింతా మహావిష్ణు అద్దంకి ఏసు, ఆబోతు ఆర్ఫన్, అంద్రాజు చల్లారావు, నిడుమోలు ఉమా, మున్సిపల్ కమిషనర్ డా: కె .వెంకటేశ్వరరావు,డాక్టర్లు: డా : పి మోహన, డా: పి. సోనియా, ఏ ఎన్ ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది,వాలంటరీలు,తదితరులు

## జిల్లాలో అదుపులో నేరాలు - ఎస్పీ మేరీ ప్రశాంతి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయని, అసాంఘీక శక్తులను అణచివేస్తున్నామని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుట్టాయగూడెం మండలంలో నాలుగు నెలల క్రితం అదృశ్యమైన 11 నెలల బాలుని ఆచూకి కోసం ప్రత్యేకంగా ఎనిమిది ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏలూరులో ఒక బాలికపై యాసిడ్ పోసిన నేరంలో నిందితులను అతి త్వరలోనే నేరాన్ని రుజువు చేయించి, వారికి జీవిత ఖైదు విధించడంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందన్నారు. 117 రోజుల్లో వారికి శిక్షపడటం గురించి వివరించారు.వారికి మూడు జీవిత కాల శిక్షలుపడ్డాయన్నారు. మహిళలపై ఏ అఘాయిత్యం జరిగినా వెంటనే చర్యలు తీసుకుని, నిందితులను అరెస్టు చేస్తున్నామన్నారు. ఆంధ్రా నుంచి తెలంగాణా రాష్ట్రానికి వెళ్ళే సరిహద్దుల వద్ద ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఆ రాష్ట్రంలో ఎన్నికలయ్యే వరకు పనిచేస్తాయని తెలిపారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి రాష్ట్ర హెూం శాఖకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. దీంతో ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టర్ పోస్టు రావడంతో పాటు సిబ్బంది పెరిగే అవకాశం ఉ



ందన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాలుగు కేసుల్లో 304 సెక్షన్లు పెట్టడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్య నివారణకు మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక మసీదు సెంటర్ లోని ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయడం లేదని, ఆ సిగ్నల్స్‌ను బాగా ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు కనబడటం లేదని ఆమె దృష్టికి ప్రభాతవార్త,మరికొందరు పాత్రికేయులు తీసుకురాగా, వెంటనే వాటి ఎత్తు తగ్గించి, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సీఐ రాజేష్‌కు ఎస్పీ ఆదేశించారు. స్థానిక పోలీస్ క్వార్టర్స్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని ఎస్పీ ప్రశాంతి తెలిపారు. విలేఖరుల సమావేశంలో సీఐ పి.రాజేష్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త–ఏలూరు : ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లో ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందని, నవంబర్ 10వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని, సజావుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ సి నిర్వహిస్తున్న గోడౌన్ లోపలికి వెళ్ళినప్పుడు సంబంధిత రిజిస్టర్ లో ఆయన సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ యం.వెంకటేశ్వర్లు, ఎఫ్ ఎల్ సి పర్యవేక్షకులు, డిఆర్డిఎ పిడి డా. ఆర్.విజయారాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్నదొర తదితరులు వున్నారు.



## ఆధ్యాత్మిక భావన మనిషిలో మానవీయ విలువలు పెంపొందిస్తాయి



భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త ఆధ్యాత్మిక భావన మనిషిలో మానవీయ విలువలు పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పాలకవర్గం అధ్యక్షులు సాగి ప్రసాదరాజు పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో విజయదశమి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ ఆర్ కె నిశాంత్ వర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రసాదరాజు దంపతులు నిశాంత్ వర్మను ఆశీర్వదించారు. పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థిని విద్యార్థులను, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ప్రాంగణం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా 1 తీర్చిదిద్దామన్నారు. అమ్మవారి దయ , చల్లని చూపులు అందరిపై ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలలో వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేవతల ఆశీస్సులతో కళాశాలకు విద్యార్థులకు మంచి జరగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు దంపతులు కూడా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ చింతలపాటి దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు అర్చకులు కామేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ 2023.పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 29వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం పట్టణం, బ్యాంక్ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపంలో నిర్వహించే పోటీల బ్రోచర్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం కేంద్రంగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా మిస్టర్ ఆంధ్రా రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు ప్రధమంగా ఏర్పాటు చేయడం, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున బాడీ బిల్డింగ్ క్రీడాకారులు రావడం, వారికి నగదు బహుమతులు అందిస్తూ ప్రోత్సాహం అందిస్తున్న పశ్చిమగోదావరి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వాహకులను అభినందిస్తున్నానని అన్నారు. రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కటారి రవిశంకర్, షేక్ ఖాసింలు మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి బాడీ బిల్డింగ్ క్రీడాకారులు పెద్ద ఎత్తున విచ్చేస్తున్నారని, విజేతలకు లక్ష రూపాయలు నగదు బహుమతులు అందిస్తున్నామని, వసతి సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. భీమవరం పట్టణంలో బాడీ బిల్డింగ్ లో ఎంతో మంది యువకులకు శిక్షణ ఇచ్చి, ఎన్నో కాంపిటీషన్స్ పోటీలు నిర్వహిస్తూ వస్తున్న షేక్ ఖాసింను ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాస్, రిచ్చి, మోటేపల్లి రామకృష్ణ లు పాల్గొన్నారు.

# ఎడవల్లిలో జగనన్న ఆరోగ్యసురక్ష



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 18....గపాలెం.. మండలం ఎడవల్లి గ్రామ కట్టు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు రక్ష అని అన్నారు పేద ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామాల్లోని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు గడపగడపకు వెళ్లి మీకు ఇంకా ఇంకా సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని కార్యక్రమం పెట్టి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు మండల వైసిపి పార్టీ అధ్యక్షులు కొఠారి మోహన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముసునూరు వెంకటేశ్వరరావు లింగపాలెం మండల సచివాలయల కన్వీనర్ అన్నపనేని శాంతారావు మాజీ సర్పంచ్ చెలికాని వెంకటకృష్ణారావు ఉప్పులూరి సంజీవరావు కార్యదర్శి సుగుణ రాజు ఏఎన్ఎంలు వాలంటీర్లు పాల్గొన్నారు

## యేసయ్య మార్గంలోనే శాంతి, సమాధానం చేకూరుతుంది : రెవరెండ్ ఆరోన్ పిలుపు




ప్రభాతవార్త–ఏలూరు : దేవాది దేవుడైన ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించినప్పుడే ప్రతి ఒక్కరికి శాంతి, సమాధానం చేకూరుతుందని రెవరెండ్ ఆరోన్ దిరిశన చెప్పారు. బుధవారం ఏలూరులోని వైఎస్ఆర్ స్టేడియం వద్ద గల సెయింట్ మైకేల్ చర్చిలో రెవరెండ్ ఆరోన్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి సంఘస్తులు ఆధ్వర్యంలో ఫాదర్ ఆరోన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేవుని కుమారుడై ప్రపంచ మానవాళి కోసం తన రక్తాన్ని చిందించి శిలువనెక్కిన ఏసుక్రీస్తు బోధనలు పాటించి ప్రపంచశాంతికి కృషి చేయాలని చెప్పారు. ఎదుటివారికి సహాయం చేయడం ద్వారా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించిన వారవుతారని సూచించారు. నిస్కల్మషమైన ప్రేమతో ప్రార్థించిన ప్రతి ఒక్కరిపై ఏసుక్రీస్తు ఆశీర్వాదం ఉంటుందన్నారు. రోజురోజుకు మానవ సంబంధాలు సన్నగిల్లుతున్న తరుణంలో దైవ భక్తి పెరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా చర్చి సభ్యుల సమక్షంలో ఫాదర్ ఆరోన్ కేకు కట్ చేయగా డెంటల్ కళాశాల ఫాదర్ మైకేల్, గౌరీపట్నం హెయిర్ కాంట్రాక్టర్ కళ్ళే నాగేశ్వరరావు, దిరిశిన ఫాతిమా రాణి, ఇమ్మానియేల్, ఫాదర్ జాన్ పీటర్, బాల స్వామి, సంఘం సభ్యులు మధు, రవి తదితరులు పాల్గొని ఫాదర్ ఆరోన్ కు శుభాకాంక్షలు తెలిపి దృశ్యాలువాతో ఘనంగా సన్మానించారు.

## శారీరక దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేసేందుకు చర్యలు : దివ్యాంగుల ఏడి



ప్రభాతవార్త–ఏలూరు : దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు అర్హులైన శారీరక దివ్యాంగులకు అందజేసేందుకు మూడు చక్రాల సైకిళ్ల ను సిద్ధం చేస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఉపసంచాలకులు జిసిహెచ్. ప్రభాకర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కోట డిబ్బలో మూడు చక్రాల సైకిళ్ల అమరిక పనులను ఉపసంచాలకులు పరిశీలించారు. ఈ పనులు ముగిసిన అనంతరం అర్హులైన శారీరిక దివ్యాంగుల కు ట్రై సైకిళ్ళు అందజేయడం జరుగుతుందన్నారు.

## మార్టేరు గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమం




పెనుమంట్ర, అక్టోబర్–18, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంధాలయంలో దసరా సెలవులు సందర్భంగా 4వ రోజు సైన్స్ సంబంధించిన పుస్తకాలు గ్రంధాలయంలో పిల్లలు చదివినట్లు గ్రంథ గ్రంథపాలకుడు పిటి శివకుమార్ తెలిపారు. క్రాఫ్ట్ మరియు చదరంగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు 12 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

# కొప్పరులో ఆధ్యాత్మిక పీఠం



నరసాపురం రూరల్ కొప్పర్రు, ప్రభాతవార్త :నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన ఆధ్యాత్మిక మండపమును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవార%శీ% ప్రారంభించారు ముందుగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు ఆలయం చుట్టూ ప్రతిక్షణం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆలయ పూజారులు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిబాబు మరెన్నో ఉన్నత పదవులు పొందాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్ మరెన్నో ఉన్నత పదవులు పొంది, పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషి చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం వైసీపీ సీనియర్ నాయకుడు పిపిఎన్.చంద్రరావు స్వగృహం వద్ద గిరిబాబు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ముందుగా కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే ఎలీజా తన ప్రసంగంలో గిరిబాబు గౌడ్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్లు పిపిఎన్.చంద్రరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, మల్నీడి బాబి, ఎంపీపీ కొడమ జ్యోతి, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, కఠారి సీతారాంబాబు, బత్తిన చిన్న, చింతా అనిల్‌కుమార్, నేకూరి కిషోర్, గంజి వినోద్, ఉగ్గం దుర్గాప్రసాద్, పి.రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగాపురంలో ఉచిత వైద్య శిబిరం

లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 18: లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో ఈనెల 19 వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం (ఉచిత వైద్య శిబిరం) గురువారం ఉదయం గం9–00–ల నుండి సాయంత్రం గం 5–00 ల వరకు గ్రామ సచివాలయం భవనం వద్ద నిర్వహించనున్నట్లు %న%.గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కృష్ణకిషోర్, డాక్టర్ అబిదా, మరియు మరో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు,కంటి వైద్య నిపుణులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ శిబిరంలో 7 రకాల ఉచిత పరీక్షలు, అవసరమైన 105 రకాల మందులు,మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తారని, కంటి అద్దాలు పంపిణీ చేస్తారని, ప్రజలందరూ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లింగపాలెం మండల అభివృద్ధి అధికారి ఆశీర్వాదం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్దానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు.

## దేవులపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు కక్ష సాధింపు చర్యే...!



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కక్ష సాధింపు చర్యల్లో భాగమే చంద్రబాబు అరెస్టు అని టీడీపీ మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం మండలం నిమ్మలగూడెం, టెక్కినవారిగూడెం, కట్టవ పొదలగూడెం గ్రామాల్లో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి వైసీపీ నేతలు శునకానందం పొందుతున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు కుక్కల మాధవరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు బలుసు కిరణ్, యూనిట్ ఇన్‌ఛార్జ్ పారేపల్లి నరసింహమూర్తి, కొఠారు ప్రసాద్, చాట్రాతి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అయ్యప్ప, శిరిపల్లి గజ్జెలు, శిరిపల్లి పద్మ, గౌరిశెట్టి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బయటికి రావాలని శోభనాచల స్వామికి విన్నపం

ఆగిరిపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా, సంపూర్ణ ఆరోగ్యంతో జైలు నుండి బయటకు రావాలని ఈదులగూడెం నుండి స్థానిక శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీనరసింహస్వామికి తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్ర చేసి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు టిడిపి ఇంచార్జ్ నిద్రపోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ పరిపాలనలో ఎన్నిసార్లు కరెంటు పై చార్జీలు పెంచారని జాబు క్యాలెండర్ విడుదల చేయలేదని మరొకసారి జగన్ గెలిస్తే ఆస్తుల అమ్ముకోవాల్సి వస్తుందని ముద్రబోయిన అన్నాడు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కోసం , విడుదల కోసం ఈ శోభనాచల్ స్వామి వారికి విన్నవించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల రైతు సంఘం అధ్యక్షులు చిట్టినేని వెంకటకృష్ణారావు మండల తెలుగుదేశం అధ్యక్షులు మలువల్లి కోటేశ్వరరావు, ఆరేపల్లి శ్రీనివాసరావు కొండ మంగయ్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరోగ్య విప్లవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఆరోగ్య విప్లవం జరుగుతుందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ పథకాన్ని సీఎం జగన్ ప్రవేశపెట్టారని కొనియాడారు. మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి పథకం అమలు కావడం లేదన్నారు. రోగులకు పూర్తిగా ఆరోగ్యవంతులయ్యే వరకు ఉచితంగా పరీక్షలు చేస్తారని, మందులిస్తారన్నారు. సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు (అంజి), పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబి కమల, కౌన్సిలర్లు అయినాల మానవత రమణమూర్తి, నేట్రు సుబ్బలక్ష్మి ప్రసంగించారు. ఈ సమావేశంలో సొసైటీ మాజీ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వరరావు, బత్తిన చిన్న, తడిక మురళీ, సంకు సురేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ కే.రమేష్, ఐసీడీఎస్ పీవో పి.బ్యూలా, దొంతు మాధవరావు నేట్రు గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఎలీజా తన ప్రసంగంలో అంగన్‌వాడీ ద్వారా చిన్నారులు, గర్భవతులు, బాలంతలు ఎంతో ఆరోగ్యవంతులుగా ఉన్నారన్నారు. బాలామృతంను వారు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎలీజా ఆరోగ్య సురక్షలో ఏర్పాటు చేసిన వివిధ ఆరోగ్య కేంద్రాలను, ఐసీడీఎస్, మెప్మా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. రోగులకు కౌన్సిలర్ మానవత రమణమూర్తి భోజన సౌకర్యం కల్పించారు.

## సూర్య కాలేజీ రోడ్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం వేగవంతంగా ప్రారంభమవుతున్నాయి. స్థానిక సూర్యక ఆలేజీ రోడ్డులో రూ.87లక్షలు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్లు తాతకుంట్ల వెంకటనాగలక్ష్మి, చింతలపూడి ఏఎంసీ వైస్‌చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, జేసీఎస్ జిల్లా కన్వీనర్ చింతా అనిల్‌కుమార్ గౌడ్, వైసీపీ సీనియర్ నాయకుడు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, గెద్దాడ శ్రీనివాస్, దాసరి శేషు, గూడపాటి రాధాకృష్ణ, స్థానికులు రాజు, విద్యావికాస్ సతీష్ చంద్, షణ్ముఖరావు , నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఎంతో కాలంగా నిర్లక్ష్యంగా ఉన్న ఈ ప్రధాన రహదారికి ఈ రోజుకు మోక్షం వచ్చిందని, ఆ ప్రాంత ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ స్థానిక పురపాలక సంఘం పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నవంబరు 1 నుంచి రాష్ట్ర వైసీపీ ఆధ్వర్యంలో జరగనున్న వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పార్టీ నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని రూపొందించడానికి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారుశీ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన మోసాలు, దురాగతాలను ప్రజలకు వివరించి, సీఎం జగన్ పాలనలో ప్రజలకు జరిగిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నవంబరు 1 నుంచి 40 రోజులు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్ చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీ రత్నం, చలమాల శ్రీనివాస్, షేక్ అక్బర్, తాతకుంట్ల నాగవెంకటలక్ష్మి, నేట్రు సుబ్బలక్ష్మి, బత్తిన చిన్న, వెంపా ఐజీ, కాసర సోమిరెడ్డి, వందనపు వెంకటేశ్వరరావు, పాములపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగనే ఎన్నికలవుతారని, పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. దొంతు మాధవ్, తడికమళ్ళ మురళీ తదితరులు ప్రసంగించారు. తొలుత ఎమ్మెల్యే ఎలీజా తన ప్రసంగంలో ఈ సమావేశానికి నాయకులు, కౌన్సిలర్లందరూ రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.

# నూకాలమ్మ వారికి బియ్యాభిషేకం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణానికి కుబేరస్థానమైన ఉత్తరాన కొలువైన శ్రీనూకాలమ్మ వారికి కాశీలో అన్నపూర్ణాదేవికి నిర్వహించే బియ్యాభిషేకం కనుల పండువగా బుధవారం నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అన్నపూర్ణమ్మ వైభవాన్ని ఆలయ ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ భక్తులకు వివరించారు. కాగా, పెన్మెత్స రాజంరాజు, నాగలక్ష్మి దేవి దంపతులు, బంగారు శ్రీనివాసరావు – వెంకటలక్ష్మి దంపతులు, చిలుపూరి సత్యనారాయణరాజు, కంది బాలకృష్ణారెడ్డి, డాక్టర్ సీత, శ్రీదివ్యారెడ్డి, కుటుంబ సభ్యులు అమ్మవారి అంతరాలయ పూజల్లో పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి ఆధ్వర్యంలో నూకాంబిక మహిళా సేవా భక్తులు, ఆలయ కమిటీ విశేష రీతిలో ఏర్పాట్లు చేసి, భక్తులకు సేవలు అందించినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు. ఆధ్యాత్మికవేత్త కేవీఎల్ఎన్.ధనకుమార్ మాట్లాడుతూ గురువారం అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించనున్నట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించాలని కోరారు. నూకాంబిక సేవా బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గంగానమ్మ వారికి రూ.2కోట్ల కరెన్సీ నోట్లతో మహాలక్ష్మీ దేవి అలంకరణ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని గంగానమ్మ వారిని శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భాలయాన్ని, అంతరాలయాన్ని రూ. 2కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో తీర్చిదిద్దారు. మహాలక్ష్మీ అలంకరణలోని గంగానమ్మవారిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చర్యలు చేపట్టింది.

## ఎమ్మెల్సీ జయమంగళ సమక్షంలో వైసీపీలోకి 500 మంది చేరిక



కైకలూరు అక్టోబర్ 18 (ప్రభాతవార్త) మండలంలోని కొట్టాడ పంచాయితీ లో తెలుగుదేశం నాయకులు సుమారు 500 మంది రాష్ట్ర శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ సమక్షంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రధమంగా జయమంగళ గ్రామస్తులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించగా జై జగన్ జై జయమంగళ అంటూ జై కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఇంత పెద్ద ఎత్తున కొట్టాడ గ్రామానికి చెందిన 500 మంది పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను కూడా కొట్టాడ గ్రామానికి చెందిన వాడినని కైకలూరు నియోజకవర్గ ప్రజలంతా ఒకసారి జడ్పిటిసి, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి జగనన్న పిలిచి మరి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని నిరంతరం మీకు సేవ చేసుకుంటూ ఉంటానని, మీకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ మైలా నరసింహస్వామి,మాజీ ఎంపీటీసీ సైదు రాంబాబు, మాజీ ఎంపీటీసీ పొన్నమండ శ్యాంబాబు, మాజీ సర్పంచ్ ఒడుగు రాములమ్మ, గ్రామస్థులు వున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యపరాజు గుర్రాజు, ముంగర నరసింహారావు, సర్పంచ్ కొల్లాటి పద్మావతి శ్రీను, ఎంపీటీసీ సిద్ధాబత్తిన సువర్ణ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగ విశ్వరూప సభ ద్వారా సత్తా చాటాలి



పెనుమంట్ర, అక్టోబర్–18, ప్రభాతవార్త: హైదరాబాదులో నవంబర్ 7వ తేదీన జరగబోవు మాదిగ విశ్వరూప సభ ద్వారా సత్తా చాటాలని నాయకులు పిలుపునిచ్చారు. మంద కృష్ణ మాదిగ మాదిగ అల్లంపూర్ నుండి హైదరాబాద్ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్ దిగుమర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన పెనుమంట్ర మండలంలో పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పలివెలపైడియ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేస్తున్న పాదయాత్ర ఈనెల 20వ తారీకు కి హైదరాబాద్ చేరుకుని ఆ తర్వాత నుంచి ఆదిలాబాద్ టు హైదరాబాద్ రథయాత్ర ప్రారంభిస్తున్నారని అన్నారు. నవంబర్ 7 తారీఖున జరగబోవు మాదిగల విశ్వరూపం మహాసభను లక్షలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. గౌరవ అధ్యక్షులు కాప ఇస్సాకు మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల కల అయినాఎస్సీ వర్గీకరణ త్వరలోనే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి దానికి చట్టబద్ధత కల్పించే లాగా మాదిగల విశ్వరూప మహాసభ ద్వారా మన సత్తా చాటుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరపు సురేష్ మాదిగ, ఉందుర్తి శ్రీను మాదిగ, చదలవాడ మాణిక్యాలరావు మాదిగ, చదలవాడ మనోహర్, ఉందుర్తి నాగరాజు, మాదిగ కండెల్లి కృష్ణ మాదిగ, చదలవాడ కొండ మాదిగ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు

నిడదవోలు అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :వాలంటీర్ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో లైన్స్ ఆడిటోరియంలో నిర్వహించిన నిడదవోలు మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమస్యలు పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ అర్జీలను జగనన్నకు చెబుతాం కార్యక్రమం ద్వారా నేరుగా స్వీకరించి తక్షణ



పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జె కెసి లో 152 అర్జీలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయం కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ డిఆర్ఓ జి నరసింహులు ఆర్డిఓ ఎస్ మల్లిబాబు ఇతర జిల్లా మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకివీడులో కదం తొక్కిన తెలుగుయువత

## - చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మహా ప్రదర్శన

భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త : తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉండి నియోజకవర్గం ఆకివీడులో తెలుగుయువత కదంతొక్కింది. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డికి వ్యతిరేకంగా నినదించింది. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు ఆధ్వర్యంలో ఆకివీడులో మంగళవారం నాడు తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు మహాప్రదర్శన నిర్వహించారు. ఆకివీడు కోదండ రామాలయం నుండి మెయిన్ రోడ్ మీదుగా గౌడ కళ్యాణ మండపం వరకూ పాదయాత్ర చేశారు. వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనపై ధ్వజమెత్తారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మద్దిపాటి ధర్మేంద్ర, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు పసల కొండ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బోడపాటి దుర్గాప్రసాద్, చైతన్య, కోళ్ళ నాగబాబు, దంతులూరి శ్రీనివాసరాజు, టిడిపి గౌడ సాధికార సమితి పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ వీరమల్లు సూరిబాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, ఆచంట నియోజకవర్గ టిడిపి నాయకులు వెంకటేష్, కేతా మురళి, సూర్య, భీమవరం నియోజకవర్గ తెలుగుయువత



అధ్యక్షులు కముజు హరిబాబు, ప్రధాన కార్యదర్శి కాసాని రామాంజనేయులు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి రాయపల్లి వెంకటేశ్వర్లు, ఉండి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు చెన్నంశెట్టి హరినాయుడు, ఉండి మండల టిడిపి అధ్యక్షులు కరిమెరక నాగరాజు, మాజీ అధ్యక్షులు జుత్తుగ శ్రీనివాస్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, చెరుకువాడ గ్రామ టిడిపి అధ్యక్షులు యిర్రింకి బుజ్జి, ఆకివీడు పట్టణ టిడిపి అధ్యక్షులు బొల్లా వెంకట్రావు, ఆకివీడు మండల టిడిపి అధ్యక్షులు మోటుపల్లి వరప్రసాద్, కాళ్ళ మండల టిడిపి అధ్యక్షులు గుండాబత్తుల నాగేశ్వరరావు, నాలుగు మండలాల తెలుగుయువత అధ్యక్షులు పాల్గొన్నారు.

# ముత్యాలపల్లిగ్రామంలో టీడీపీ నాయకులు వలలతో నిరసన

మొగల్తూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త : గతకొద్దిరోజులక్రితం జాతీయతెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదుని ఆక్రమ ఆరెస్టు నిరసిస్తూ మొగల్తూరు మంలం ముత్యాలపల్లి గ్రామంలో బుధవారం తెలుగుదేశం నాయకులు కర్యకర్తలు అభిమానులు వలలతో నిరసనలు తెలిపారు ముందుగా ఎన్టీరామారావు విగ్రహానికి పు లమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు చంద్రబాబు నాయుదుని తక్షణం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, పార్టీ నాయకులు కోప్పనాతి జనకమహరాజు పెద్దసీంగ్ నాగేశ్వరరావు వాటాల శ్రీను బందన నాగేశ్వరరావు కొల్లాటి సాయిబాబు కొల్లాటి



కోటేశ్వరరావుకొల్లాటి నాగేశ్వరరావు కొప్పడి పెద్దిరాజు కొల్లాటి పెంటయ్య కొల్లాటి మూలాస్వామి కొల్లాటి బాలకృష్ణ నాగడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో ఘనంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

నిడదవోలు అక్టోబర్ 18 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయమునందు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఘుమ నాలుగవ రోజు బాలా త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారు ప్రత్యేక దర్శనం ఇచ్చారు. ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించగా 226 మంది దంపతులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ దేవులపల్లి రవిశంకర్, కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, ఐనీడి వెంకటకృష్ణ, మిద్దె శ్రీను, రేలంగి మారుతి శివ భాస్కరరావు, భువనేపల్లి ఉమాదేవి, ప్రధాన అర్చకులు ఎస్ వి కే శర్మ పర్యవేక్షించారు నాలుగవ రోజు ఆదాయం ప్రత్యేక కుంకుమ పూజల ద్వారా 45,200 దర్శనం ద్వారా 15,680 రూపాయలు నిత్య అన్నదాన పథకం ద్వారా 13, 990 రూపాయలు ప్రసాదాలు అమ్మకం ద్వారా 25,200 ఇతర పూజ టిక్కెట్ల ద్వారా 20,641 మొత్తం 1,20,711 రూపాయలు ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం తెలిపారు.



**20వ తేదీన సామూహిక సరస్వతీ పూజ**

శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు 20వ తేదీ శుక్రవారం నాడు మూలా నక్షత్రం కావున ఆరోజు ఉదయం 8 గంటలకు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సామూహిక సరస్వతి పూజ నిర్వహించబడునని యావన్మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# ఆరోగ్యం అందరి హక్కు

బుట్టాయగూడెం, అక్టోబరు 18, ప్రభాతవార్త : పేదలందరికీ ఆరోగ్యం ఒక హక్కుగా అందాలన్న లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం బుట్టాయగూడెం మండలం సీతప్పగూడెం సచివాలయం పరిధి కాపవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రజల చెంతకే నిపుణులైన వైద్యులను పంపి రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తుందన్నారు. అనంతరం రూ.26లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శాంతి రమణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, మండల వైసీపీ కన్వీనర్ అల్లూరి రత్నాజీ, వైస్ ఎంపీపీ గగులోతు మోహనరావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ సరియం లక్ష్మీ చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

(చిన్నంపేట)చాట్రాయి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించడమే ఏకైక లక్ష్యమని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం, చిన్నంపేట గ్రామంలో "బాబుతో నేను"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు ఇది ప్రభుత్వం నిర్వహిస్తున్న కక్ష సాధింపు చర్యలు ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్సుతో వైకాపాకు పట్టం కట్టిన ఓటర్లను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిండా ముంచారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో అరకొర పథకాలు అందించి మోసం చేసిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించే ప్రయత్నంలో ఉన్నారని వీటిపై దృష్టి పెట్టాలని ఓటర్లంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెదేపాకు ప్రజాదరణే శ్రీరామరక్ష అని చంద్రబాబుపై



ప్రభుత్వం కక్షసాధింపునకు పాల్పడుతోందన్నారు. అధర్మ పాలనలో ధర్మానికి సంకెళ్లు వేశారని ఆవేదన వ్యక్తంచేశారు. వైకాపా అరాచక పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు, మంచెన పూర్ణచంద్రరావు, పలగాని దుర్గారావు, రాయవరపు పుల్లారావు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, మందలపు జగదీష్, చీకటి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్మ తున్న ముద్దాయిల అరెస్టు



ఆగిరిపల్లి. అక్టోబర్ 18 (ప్రభాతవార్త): వడ్లమాను కరెంట్ ఆఫీస్ వద్ద గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను బుధవారం ఉదయం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినారు. స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబుకు రాబడిన సమాచారం మేరకు తాసిల్దార్ ఉదయభాస్కర్ వారి సిబ్బంది సమక్షంలో మల్లెల వెంకట సుబ్రమణ్య సాయి లోహిత్, బొమ్మను పోయిన శివాజీ గంప గోపి సాయికుమార్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1125 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయగా, నూజివీడు రూరల్ సిఐ బాల సురేష్ ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మేరీ ప్రశాంతి డి అశోక్ కుమార్ గౌడ్ లు గంజాయి సేవించిన రవాణా చేసిన అమ్మకం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకొని రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

## - నూజివీడు శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు




(పోతనపల్లి)చాట్రాయి, అక్టోబర్18, ప్రభాతవార్త : పేదలందరికీ వైద్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. బుధవారం చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే ప్రతాప్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు. ప్రైవేట్ ఆసుపత్రులతో దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని మెరుగైన వైద్యం కావాలంటే నూజివీడులో వంద పడకల ఆసుపత్రి కూడా పూర్తి అయిందని చెప్పారు. గ్రామాలలో అనారోగ్యంగా ఉన్న వారి వివరాలను వాలంటీర్లు సేకరించి వైద్యాధికారులకు ముందుగానే సమాచారం అందించారని దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ప్రతి నెల మందులు ఇచ్చే విధానాన్ని రూపొందించమని ప్రజలు కార్పొరేట్ వైద్యం వైపు మొగ్గుచూపకుండా ప్రభుత్వం వైద్యాన్ని పొందాలని ఆయన కోరారు. ఆధార్ కార్డు ద్వారా పేరును నమోదు చేసుకుంటే రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినా వైద్య సేవలు అందుతాయని ఆయన తెలిపారు. నాడు నేడు పేరుతో ప్రభుత్వాసుపత్రులన్నీ కొత్త రూపు సంతరించుకున్నాయని వైద్యులతో పాటు మందులు కొరత లేకుండా ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్య వైద్యం వ్యవసాయం పై ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో నెలకు ఒకసారి 104 ద్వారా వైద్య సేవలు అందుతున్నాయని ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో ఇటువంటి విధానం లేదని పక్క రాష్ట్రాల వాళ్ళు వచ్చి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలను అడిగి తెలుసుకుంటున్నారని చెప్పారు. అందువల్ల ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మర్చిపోకూడదని తిరిగి ఆయనకే పట్టం కట్టే విధంగా ప్రజలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, కారంగుల శ్రీనివాసరావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, తాసిల్దార్ విశ్వనాధరావు, ఎండిఓ దుర్గాప్రసాద్, ఎస్సై స్వామి తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లులో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మహిళలు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు జరిగే మేలును వివరించారు. ప్రభాతవార్త పాలకొల్లు



## గజలక్ష్మీ అలంకరణలో కాళ్లకూరు లక్ష్మీదేవి



కాళ్ల, అక్టోబర్17, (ప్రభాతవార్త)స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా లక్ష్మీ దేవిని గజలక్ష్మీ గా అలంకరించారు. శ్రీ చక్ర అభిషేకం నిర్వహించారు అలంకరణ దాతలు భీమవరంకు చెందిన గొట్టుముక్కల అభిలాష్ వర్మలక్ష్మీదుర్గ భవాని జోగిరామరాజు నిషిత దంపతులచే సామూహిక సహస్రనామ కుంకుమ పూజలు సాయంత్రం అష్టోత్తర శతనామార్చన ఆలయ ప్రదక్షిణము గావించినారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు, ధర్మకర్తలు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ భక్తులకు కావలసిన సౌకర్యాలు కలిగించారు.

# అమ్మవారికి 1.5 కేజీల వెండి కిరీటం బహుకరణ



కాళ్ల, అక్టోబర్ 18 (ప్రభాతవార్త): దేవి శరన్నవరాత్రి సందర్భంగా మండలం కోమటి గుంట దుర్గాదేవి దేవాలయంలో చతుర్థి వార్షికోత్సవ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. పెద్దిరెడ్డి విశ్వనాథం-పార్వతి దంపతుల కుమారుడు పెద్దిరెడ్డి శివన్నారాయణ- నాగ శ్రీవల్లి దంపతులచే అమ్మవారికి వెండి కిరీటం బహుకరించారు. సహస్ర కుంకుమార్చన అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్తలు ఎరుబండి రామాంజనేయులు, భవానీలు భక్తులు, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

కాళ్ల అక్టోబర్ 18, (ప్రభాతవార్త) :ప్రజాస్వామ్యాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం.. బాబు తోనే నేను అంటూ గొంతెత్తి చాటుదామని మాజీ సర్పంచ్ మంతెన ఆంజనేయ రాజు అన్నారు. మండలంలోని ఏలూరుపాడులో బాబుతోనేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ కక్షతో అరెస్టు చేశారని ప్రజా సమస్యల కోసం రోడ్డు ఎక్కి ప్రభుత్వాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం యువత భవిష్యత్ కోసం నిత్యం తపించే చంద్రబాబుని రాజకీయకక్షతో అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. కార్యక్రమంలో కనగర్ల సత్యనారాయణ, సో దా బత్తుల వంశీ, సోదాబత్తుల బాలకృష్ణ, యాళ్ళ చిట్టిబాబు, వక్కపట్ల దుర్గారావు, దివ్వెల శ్రీను, పొట్టి ప్రభాకర్, గోడపాటి యోహాను, లింగం యేసయ్య, గన్నాబత్తుల నాగేశ్వరరావు, కోక చంద్రశేఖర్ ,దాడి ఏడుకొండలు, రంగబాబు తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 15న విజయవాడలో

## సిపిఎం భారీ బహిరంగ సభ



ప్రభాతవార్త-ఏలూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంకి మకాం మారుస్తానని ప్రకటించడం ప్రజల మనోభావాలు వ్యతిరేకమని, అమరావతి నుండే రాష్ట్ర పరిపాలన సాగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ ఏడాది నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బుధవారం ఏలూరులోని ఉద్దరాజు రామం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రాజధానుల చట్టాన్ని ఉపసంహరించుకున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వమే అసెంబ్లీలో ప్రకటించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ ఎక్కడైనా ఉండవచ్చని కానీ అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను విశాఖపట్నం మారుస్తానంటే ప్రజలు హర్షించరని, ఇది అస్థిరత్వ పాలనకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వ్యవహరించడానికి ఇది రాచరికం కాదని ప్రజాస్వామ్యమని చెప్పారు. అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని అమ్ముకునే హక్కులు కల్పిస్తామని చెప్పడం ద్వారా వాస్తవ అసైన్డ్ లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. వాస్తవ లబ్ధిదారులు వారి వారసులకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ లబ్ధిదారుల జాబితాలను ఆన్లైన్లో పెట్టడం, గ్రామ సచివాలయం వద్ద జాబితాలు ఉంచడం వంటి చర్యలతో పారదర్శకంగా జరగాలన్నారు. మహిళల పేరుతో అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని చెప్పారు. కృష్ణా డెల్టా పరిధిలో ఏలూరు, బాపట్ల,కృష్ణా, గుంటూరు తదితర జిల్లాల్లో వేలాది ఎకరాలలో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వ్యవసాయానికి కరెంటు కోతలు తీవ్రంగా ఉన్నాయని చెప్పారు. పట్టిసీమ ద్వారా సాగునీరు అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. వరి పొట్ట దశలో సాగునీరు ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. సాగునీరు ఎద్దడిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. చంద్రబాబు ములాఖత్ విషయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను అరెస్టులు చేయడం కాదన్నారు. ఇతర పార్టీలు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులుపైన ఉద్యమాలపైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న సందర్భాల్లో తెలుగుదేశం మౌనంగా ఉంటున్నదని,ఇతరులపై నిర్బంధాన్ని కూడా తెలుగుదేశం ప్రశ్నించాలని కోరారు. కేంద్ర బిజెపి రాష్ట్రంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మద్యంపై 24 గంటల్లో కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వినతిపత్రం ఇచ్చారని మూడు రోజులు గడుస్తున్న కేంద్రం ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలన్నారు. బిజెపి చెప్తున్న మద్యం కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు కు కేంద్రం ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరుస్తూ ఎన్డీఏలో జనసేన ఏ విధంగా భాగస్వామ్యం అవుతుందో రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్రాన్ని ప్రశ్నించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు :

### -కేరళ తరహాలో ఉపాధిహామీ వేతనాలు ఇవ్వాలి

### -రాష్ట్ర సదస్సులో సిపిఎం ఎంపి శివదాసన్ డిమాండ్

ప్రభాతవార్త-ఏలూరు : పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని సిపిఎం రాజ్యసభ ఎంపి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు శివదాసన్ తీవ్రంగా విమర్శించారు. ఉపాధిహామీ, చట్టం పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరులోని శ్రీ కాశీవిశ్వేశ్వర కళ్యాణ మండపంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధిహామీ చట్ట పరిరక్షణ పనిదినాలు, వేతనాల పెంపులై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.రవి అధ్యక్షత వహించారు. ఉపాధి హామీ సమస్యలపై సదస్సులో తీర్మానాలు చేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన శివదాసన్ మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం ఒకే దేశం - ఒకే చట్టం - ఒకే రేషన్ కార్డు - ఒకే ఆధార్ కార్డు అంటూ నినాదాలు చేస్తోందని మరి అదే విధంగా ఒకే దేశం - ఉపాధి కార్మికులందరికీ ఒకే వేతనం అని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. కేరళ కంటే ఆంధ్రప్రదేశ్లో ఉపాధి హామీలో ఉపాధి కూలీలకు తక్కువ వేతనాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ లో 2022-23లో లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తే 2023-24 బడ్జెట్ లో రూ.70వేల కోట్ల రూపాయలకు కుదించడం అన్యాయమని విమర్శించారు. బడ్జెట్ నిధుల కోతల ఫలితంగా అడిగిన వారందరికీ పనులు కల్పించలేకపోతున్నారని చెప్పారు, వెనుకబడిన ప్రాంతాలలోనే కాకుండా యంత్రాలు, వ్యాపార పంటలు వచ్చిన డెల్టా ప్రాంతాల్లో కూడా వ్యవసాయ కార్మికులు వలసలు పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలో సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేసి పెన్షన్లు వంటి పథకాలను అమలు చేస్తుందని వివరించారు. విద్య, వైద్యం వ్యవసాయ డార్మిక కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా కేరళ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు. దేశంలోనే అతి తక్కువ ఫీజులతో కేరళలోని వ్యవసాయ కార్మిక కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకో గలుగుతున్నారని అన్నారు. ఇటీవల కేరళలో బిజెపి నాయకులు ప్రజలకు చీరలు పంచారని, కాని వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కావల్సింది చీరల పంపిణీ కాదని భూముల పంపిణీ కావాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో కూడా వ్యవసాయ కార్మికులకు భూ పంపిణీ జరిగితేనే నిజమైన



అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రం వలే పట్టణ ప్రాంతాల్లో ఉపాధిహామీ అమలు చేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులందరికీ ఉపాధి కల్పించి, కనీస వేతనాలు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపచేయాలన్నారు. రెండు పూట్ల పనులు రద్దు చేయాలని, సమ్మర్ అలవెన్సు 10 శాతం ఇవ్వాలన్నారు. పని చేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆన్లైన్ మస్టర్ రద్దు చేసి పాత పద్ధతిని అమలు చేయాలని, పే స్లిప్పులు ఇవ్వాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్సి షేక్ సాబ్జి మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగిన తర్వాత పని దినాలు తగ్గిపోవడంతో వ్యవసాయ కార్మికులు సుదూర ప్రాంతాలకు వలసలు పోవాల్సి వస్తోందన్నారు. ప్రతీ కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించి, కనీస వేతనం 600 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. శాసన మండలిలో ఉపాధిహామీ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, మంతెన సీతారాం, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, రాష్ట్ర నాయకురాలు వి.శివనాగరాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పోరండ్ల శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు డిఎన్విడి ప్రసాద్, పి.కిషోర్, జి.రాజు, తెల్లం రామకృష్ణ, ఎం. నాగమణి తదితరులు మాట్లాడగా వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధిహామీ కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.

# 4వరోజు శ్రీ ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ శ్యామలాంబ

కైకలూరు అక్టోబర్ 18 (ప్రభాతవార్త): నియోజవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్యామలాంబ అమ్మవారుశ్రీ శ్యామలాంబ అమ్మవారు 4వ రోజు శ్రీ ధనలక్ష్మిదేవి గా దర్శనమిచ్చారు. ఉదయం పూజలలో 115 మంది దంపతులు పాల్గొనగా చండీ యాగం పూజలో 16 మంది దంపతులు పాల్గొన్నారు. మాజీ శాసన మండలి కమ్మిలి విఠల్ రావు దంపతులు శ్రీ అమ్మ వారి దర్శించుకున్నారు.అమ్మవారి కి పుష్పాలంకరణ కు సహకరించినవారు వారు పిచ్చికల సూర్యనారాయణ దంపతులు, ఉచిత ప్రసాదము దోనేపూడి విష్ణు శివనాగ ప్రసాద్, శ దుర్గారావు, వడ్లని శ్రీరామ చంద్రమూర్తి, వరదా వెంకట శివరామ కృష్ణ కిషోర్, గాధంశెట్టి నాగ వెంకట సత్య సూర్య మోహనరావు, శ్రీ శ్యామల నాట్య కళా అకాడమి లక్ష్మీ జ్యోతి, నాగిరెడ్డి శ్యామల ఏర్పాటు చేసినారు.



దేవస్థాన చైర్మన్ గుర్రం రాంబాబు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ రామలింగేశ్వర వారిదేవస్థాన చైర్మన్ బూరుబోయిన మోహనరావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.శ్రీ చండీ యాగపూజ కార్యక్రమములు శాస్త్రోత్తంగా కొల్లిపర పూర్ణచంద్ర కుమార్ బృందం మరియు ఆలయ అర్చక స్వాములు రుద్రపాక భీమకిషోర్ , మల్లెల సీతారామయ్య , ఉభయ దాతలు చే పూజ ఘనంగా జరిపించారు. సాయంత్రం సాంప్రదాయ సాంస్కృతి వినోద కార్యక్రమాలు నిర్వహించారు. నేడు శ్రీ శ్యామలాంబ అమ్మవారు శ్రీ ధాన్యలక్ష్మి దేవి గా భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. చండీ హెూమము మరియు ఉదయం పూజలో పాల్గొను వారు ముందుగా కార్యాలయములో సంప్రదించి తమ పేర్లు గోత్రనామములు నమోదు చేయించు కొనవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి శేఖర్ కోరారు.

# మిద్దె తోటల్ని ప్రోత్సహిస్తోన్న జ్యోతి



ఆరోగ్యాన్ని అందించే 'నల్ల బంగారా'న్ని పండిస్తున్నారామె. తనని అనారోగ్యం నుంచి బయటపడేసిన ఆ 'ఆహార మంత్రాన్ని' రైతులకూ, ప్రజలకు పరిచయం చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారు. 16 ఎకరాల్లో వానపాముల్ని సాగుచేస్తూ.. రైతులు, మిద్దెతోట పెంపకందార్లు సేంద్రియ బాట పట్టేలా చేస్తున్నారు హైదరాబాద్‌కి చెందిన గుత్తా జ్యోతి వెంకటరెడ్డి. ఆ విశేషాలను తెలుసుకుందాం..

మాది వ్యవసాయ కుటుంబం నల్గొండలోని గుద్రపల్లి మా సొంతూరు. టీచర్ కావాలని బిఇడి చదివా. కానీ నాన్న చనిపోవడంతో.. ఆ కల నెరవేరలేదు. హైదరాబాద్‌కి చెందిన వెంకటరెడ్డితో నా వివాహం అయ్యింది. ఆయన వ్యాపారవేత్త. ఇద్దరు పిల్లలు, జీవితం అలాగే సాగిపోయి ఉంటే నేనిలా వ్యవసాయ వ్యాపారవేత్తని అయి ఉండేదాన్ని కాదేమో. మా వారికి వ్యాపారంలో వరుసగా నష్టాలు పలకరించాయి. దాన్నుంచి బయటపడటానికి డెయిరీఫామ్‌ని మొదలుపెట్టారు. సరైన అవగాహన లేక దాంట్లోనూ నష్టాలే. దాంతో నేను చీరల వ్యాపారం మొదలుపెట్టా. కాస్త ఫరవాలేదు అనుకొనే సమయానికి మరో దెబ్బ. నన్ను అనారోగ్యం కుదివేసింది. పెద్ద పేగులో గడ్డ ఏర్పడిందన్నారు వైద్యులు. ఆపరేషన్ చేసి తొలగించారు. కానీ కలుషిత ఆహారానికి దూరంగా ఉండమన్నారు. దాంతో ఆరు నెలలు డాక్టర్లు చెప్పినట్టుగా మందులు వేయకుండా మేం సొంతంగా పండించిన ఆహారమే తిని ఏడాదికల్లా కోలుకున్నా. అంత త్వరగా కోలుకోవడం చూసి డాక్టర్లే ఆశ్చర్యపోయారు. అప్పుడు వచ్చిన ఆలోచనే వర్మీకంపోస్ట్ తయారీ.

**భూమి కలుషితం కాకుండా...** ఒకప్పుడు కేన్సర్ నూటికో కోటికో ఒకరికి వచ్చేది. అలాంటిది ఎవరి నోట విన్నా అదే మాట. దీనికి కలుషిత ఆహారం కూడా కారణమే అనిపించింది. అందుకే సమస్య ఎక్కడుందో మందు అక్కడే వేయాలనుకున్నా. భూమి కలుషితం కాకుండా, సేంద్రియ ఎరువుని తయారు చేసి రైతులకి అందించాలనుకున్నా. మాది వ్యవసాయ కుటుంబం కావడంతో కొంత అవగాహన ఉంది. దీనికి తోడు కొంత మంది శాస్త్రవేత్తలతోనూ మాట్లాడాను. వర్మీకంపోస్ట్‌తో భూమికీ, పంటకీ కూడా లాభం. అందుకే పెద్ద అంబర్‌పేట్‌లో 3.5 ఎకరాలు లీజుకి తీసుకుని వానపాముల పెంపకం చేపట్టా. మొదట్లో సరైన అవగాహన లేక పక్షులు వాటిని తినేసేవి. వాతావరణ మార్పులకీ వానపాములు చనిపోయేవి. దీనికి తోడు చుట్టాలు, ఇరుగు పొరుగువాళ్లు 'ఇంత చదువుకున్నావ్ పెంటతో వ్యాపారం ఏంటి' అనేవారు. ఇక ఆపేద్దామనుకున్నా. మావారు ధైర్యం చెప్పడంతో మరిన్ని జాగ్రత్తలు తీసుకుని ముందుకెళ్లా. వానపాములు పెరిగే బెడ్స్‌ని పూర్తి నీడలో ఉంచి, పక్షులు రాకుండా షెడ్‌లు, నెట్ వేశా. నల్లబంగారం లాంటి వర్మీకంపోస్ట్ కోసం 60 రోజులు ఓపిగ్గా ఎదురుచూడాలి.

మొదట్లో రైతుల్లో అవగాహన పెంచడానికి చాలా సమయం పట్టింది. కొవిడ్ తర్వాత ప్రజల్లో అవగాహన పెరిగి వాళ్లే మా దగ్గరకు రావడం మొదలుపెట్టారు. రైతులు, మిద్దెతోటలు పెంచేవాళ్లు, గృహిణులు మా ఉత్పత్తులని ప్రత్యేకంగా అడుగుతున్నారు. దాంతో వాళ్ల కోసం వేపపిండి, కోకోపీట్, పాట్‌మిక్స్, ఎర్రమట్టి, జీవామృతం తయారుచేస్తున్నా. వానపాముల్నీ విడిగా అమ్ముతాం. 12 యేళ్ల క్రితం మొదలైన ఈ వ్యాపారం ఇప్పుడు ఆదిభట్ల, పెద్దఅంబర్‌పేట్, తారమతిపేట్, నాదర్‌గుల్ ప్రాంతాలకు విస్తరించింది. 16 ఎకరాల్లో సాగుచేస్తున్నాం. ఈ ఉత్పత్తులను విదేశాలకూ పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. 40 మంది ఉపాధి పొందుతున్నారు. నెలకి అన్ని ఖర్చులు పోను రూ.2 నుంచి 3 లక్షల వరకు ఆదాయం వస్తోంది. నేను చేస్తున్న సేంద్రియ ఎరువుల తయారీని సోషల్ మీడియాలో చూసిన తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి తన ఇంటికి పిలిచి మరీ ప్రశంసించడం సంతోషంగా అనిపించింది. రైతులందరూ రసాయనాలకు దూరంగా సేంద్రియం బాట పట్టాలన్నదే నా లక్ష్యం.

## నేటి అలంకరణ

# శ్రీ మహా చండీ దేవి



"హ్రీంకారాసన గర్భితా నలశిఖాం సౌఃక్లీం కళాంబిభ్రతీం
సౌవర్ణాంబరధారణీం వరసుధాదౌతాం త్రినేత్రోజ్జ్వలాం
వందే పుస్తకపాశమంకుశ ధరాం స్రగ్భూషితాముజ్జ్వలాం
త్వాం గౌరీం త్రిపురాం పరాత్పర కళాం శ్రీచక్రసంచారిణీం!!"

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 5వ రోజు శ్రీ మహా చండీదేవిగా బెజవాడ దుర్గమ్మ భక్తులకు దర్శనమీయనుంది. సాధారణంగా అమ్మను పట్టువస్త్రాలతో అలంకరిస్తారు. కానీ ఈ అవతారంలో అమ్మవారి అలంకారం పూర్తిగా వస్త్రాలతో సహా స్వర్ణమయమై ఉంటుంది. విజయవాటిక (ప్రస్తుతం విజయవాడ)ను పరిపాలించిన మాధవవర్మ అనే రాజు ధర్మనిరతికి మెచ్చిన అమ్మవారు విజయవాడలో కనకవర్షం కురిపించింది. అందుకు గుర్తుగా ఆనాటి నుండి దసరా ఉత్సవాలలో మొదటి రోజున అమ్మవారిని స్వర్ణకవచంతో అలంకరించడం ఆనవాయితీగా వచ్చింది. ఈ అవతారంలో అమ్మవారి దర్శనం సకల పాపాలను పోగొట్టి, లౌకిక సంపదలు చేకూరుస్తుంది.

**అలంకారం :** అమ్మవారికి అలంకరించే పట్టుచీర బంగారు వర్ణంతో జరీ అంచు కలిగి స్వర్ణకాంతులతో ధగధగలాడుతుంది.

**మంత్రం :** "ఓం హ్రీం శ్రీం క్లీం మహాచండికాయై నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఎరుపు, పసుపు రంగు పూలతో అమ్మవారిని పూజించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి పులిహోర, పొంగలి నివేదన చేయాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# నేడు అలిగిన బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఆరవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఆరు వరుసఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. అలిగిన బతుకమ్మగా ఆడరు.

# ఆకట్టుకునే దాండియా స్టిక్స్





బతుకమ్మ, దసరా అంటేనే దాండియా, గర్బా నృత్యాల కోలాహలం! ఈ నవరాత్రులూ యువతులు, మహిళలు 'దాండియా ఆటలు ఆడ.. సరదా పాటలు పాడ..' అంటూ తమ ఆటపాటలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటుంటారు. అయితే ఈ సరదా ఆటల్లో దాండియా స్టిక్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఎందుకంటే చాలామంది అమ్మాయిలు సాధారణ కోలలతో పాటు వివిధ రకాలుగా అలంకరించిన దాండియా స్టిక్స్‌ని ఎంచుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. వారి అభిరుచులకు తగినట్లుగానే ఏటికేడు ఆకర్షణీయంగా ముస్తాబై అతివల మనసు దోచుకుంటుంటాయివి.













# సగ్గు బియ్యంతో వడలు..

సగ్గు బియ్యంతో స్పెషల్‌గా..
రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో ఉల్లి దోశ, సాంబారు ఇడ్లీ అంటే ఎవర్తికైనా బోర్ కొడుతుంది. అందుకే ఈ సారి సగ్గుబియ్యంతో వడలు వేసుకోండి. సాబుదానా బోండాలను ఒకసారి రుచి చూస్తే మీ బ్రేక్‌ఫాస్ట్ మెనూలో అవి రెగ్యులర్ అయిపోతాయి. ఇంకా సగ్గుబియ్యంతో దోశలు, థాలీ పీట్, పాపడ్ వంటివి చేసుకోవచ్చు. వాటి తయారీ విశేషాలు తెలుసుకుందాం..

**కావలసినవి:** సగ్గుబియ్యం-ఒకటిన్నర కప్పు, బంగాళదుంపలు-రెండు, పంచదార-అర టీస్పూన్, పల్లీలు-ముప్పావు కప్పు, పచ్చిమిర్చి-మూడు, కొత్తిమీర- ఒక కట్ట, నిమ్మరసం-అర టేబుల్‌స్పూన్, ఉప్పు-రుచికితగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ విధానం :** సగ్గుబియ్యాన్ని కడిగి పావు కప్పు నీళ్లు పోసి మూత పెట్టి రెండు గంటలపాటు పక్కన పెట్టుకోవాలి. బంగాళదుంపలను మెత్తగా ఉడికించుకుని పొట్టు తీసేసి ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. పల్లీలు వేయించి పొడి చేసుకోవాలి. ఇప్పుడు బంగాళదుంపల బౌల్‌లో సగ్గుబియ్యం, పల్లీల పొడి, పచ్చిమిర్చి, కొత్తిమీర, నిమ్మరసం, పంచదార, తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా తీసుకుంటూ వడలుగా ఒత్తుకోవాలి. తరువాత కొద్దిసేపు వాటిని ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. స్టవ్‌పై కడాయి పెట్టి నూనె పోసి వేడి అయ్యాక వడలు వేసి వేయించాలి. ఏదైనా చట్నీతో సర్వ్ చేసుకోవాలి. ❑

# సువాసనల కురులు

చాలా మందిలో తల స్నానం చేసిన మరుసటి రోజే జుట్టు కళావిహీనమవుతుంది. లేదా జిడ్డుగా తయారవుతుంది. దీనికి చుండ్రూ తోడైతే ఒకలాంటి వాసన. ఆరోగ్యంగా కనిపించడంతోపాటు తల సువాసనలూ వెదజల్లాలా? అయితే వీటిని ప్రయత్నించేయండి.



**మల్లె..** అరకప్పు గులాబీ నీటికి నాలుగు చుక్కలు వెనీలా ఎక్స్‌ట్రాక్స్, రెండు టేబుల్ స్పూన్ల గ్రేప్‌సీడ్ అయిల్, పది చుక్కలు జాస్మిన్ ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని సన్నమంట మీద కొద్దిగా వేడిచేయాలి. చల్లారాక స్ప్రే బాటిల్‌లో పోస్తే సరి. తలస్నానం చేసి, జుట్టు ఆరబెట్టుకున్నాక దీన్ని తలంతా స్ప్రే చేసుకోవాలి. తేలిగ్గా మాడుమీద ఇంకడమే కాదు. జిడ్డూ ఉండదు. పైగా వెంట్రుకలకు తేమనందించి మెరిసేలానూ చేస్తుంది.

**గులాబీ...** కప్పున్నర గులాబీ నీటికి కొన్ని చుక్కలు చొప్పున మల్లె, నారింజ నూనెల్నికలపాలి. దీన్నో స్ప్రే బాటిల్‌లో పోసుకుంటే సరి. తలస్నానం చేసి నీరు కారడం ఆగాక తల, వెంట్రుకలకు దీన్ని స్ప్రే చేసుకుంటే చాలు. ఉండ్రు, జిడ్డులను దూరం చేస్తుందిది. చిక్కులు తేలిగ్గా వీడేలా చేయడంతపాటు వెంట్రుకలు మెరవడంలోనూ సాయం చేస్తుంది.

**కలబందతో...** కప్పు నీటికి పావు కప్పు అలొవెరా గురజ్జు, టేబుల్ స్పూను కొబ్బరి నూనె జోడించి బాగా కలపాలి. దీన్ని తలస్నానం చేశాక స్ప్రే చేసుకుంటే. మాడుపై మృతకణాలను తొలగించడంలో సాయపడుతుంది. దురద, అలర్జీలను దూరం చేయడంతోపాటు కురులు వేగంగా పెరిగేలా, మృదువుగానూ ఉండేలా చేస్తుంది. ❑

# వారిలో నైపుణ్యాలను పెంచండి..



చిన్నారుల్లో బాల్యం నుంచి సృజనాత్మకత పెంచడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. ఇదేవారిని వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంచుకునేలా చేస్తుందని చెబుతున్నారు.

పిల్లల గది గోడలకు అంతరిక్షం, రకరకాల జంతువుల బొమ్మల పోస్టర్లు వంటివి ఉండేలా ఏర్పాటు చేయాలి. ఇవి వారిలో అన్వేషణ తరహా ఆలోచన మొదలయ్యేలా చేస్తాయి. తెలియని విషయాలను తెలుసుకోవాలనే ఆత్రుత పెరుగుతుంది. కొత్త విషయాల పట్ల ఆసక్తిని పెరిగేలా చేస్తాయి. క్రమేపీ సృజనాత్మకంగా ఆలోచించడం మొదలు పెడతారు. పిల్లల సందేహాలను తీర్చడానికి పెద్దవాళ్లూ కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉండాలి. అప్పుడే చిన్నారుల మెదడుకు కావాల్సిన మేతను అందించగలుగుతారు. **విశ్లేషణ....** హోంవర్క్ చేసే బల్లపై భూగోళం బొమ్మను అమర్చాలి. గది గోడకు అట్లాస్ ఉండాలి. దీంతో భౌగోళికపరంగా వారిలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. వాటి గురించి తెలుసుకోవా లనే ఆసక్తి వస్తుంది. మనం నివసించే భూమి గురించి అది తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరగడం వింతగా అనిపిస్తుంది. అట్లాస్‌లో ప్రపంచదేశాలు, ఆయా భాషలు, ప్రాంతాల విశేషాలు వంటివన్నీ రోజుకొకటి చెప్పాలి. అవన్నీ వారికి భూగోళం గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచుతాయి. ప్రతి చిన్న విషయంపై విశ్లేషణ ఇవ్వగలిగితే చాలు. వారి మెదడు చురుకుగా, సృజనాత్మకంగా మారుతుంది.

**కానుకలు...** ప్రత్యేక సందర్భాల్లో చిన్నారులకిచ్చే కానుకలు వారిని ఆలోచింపచేసేలా ఉండాలి. తోటిపిల్లలకు ఇచ్చే కానుకలను పిల్లలతోనే తయారు చేయించాలి. అలా వారి మెదడులో కొత్త డిజైన్ల ఆలోచనలొస్తాయి. దుకాణంలో కొన్న బొమ్మలకన్నా తమ చేత్తో తయారు చేసే వాటిపై పిల్లలకు ఎక్కువ ఆసక్తి పెరుగుతుంది. కాగితం అట్ట, క్లే వంటి వాటితో రకరకాల బొమ్మల ఆలోచనలు అందిస్తే చాలు. ఉత్సాహంగా నేర్చుకుంటారు. అలాగే క్విజ్ పూర్తి చేయడం నేర్పాలి చెస్, క్యారమ్స్ వంటివి వారి మెదడును మరింత చురుకుగా పని చేసేలా సృజనాత్మకతను పెంచుతాయి. ❑

# కౌన్సెలింగే సరైన చికిత్స

వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

మావారికి తాగుడు, వాగుడు ఎక్కువ అయ్యింది. పెళ్ళయిన కొత్తలో ఎప్పుడో ఒకప్పుడు తాగిఇంటికి వచ్చేవారు. పార్టీలనో మిత్రుల బలవంతం వల్ల తాగవలసి వచ్చిందని సాకులు చెప్పేవారు. ఇంకెప్పుడు తాగనని ప్రాథేయ పడేవారు పదేళ్ల తరువాత తిరగబడి మాట్లాడటం ప్రారంభించారు. రోజు తాగి ఇంటికి వచ్చేవారు. అడిగితే ఎదురు తిరిగి ఇష్టం ఉంటే కాపురం చెయ్యి లేకపోతే వదిలెయ్యి అంటూ ఈసడించుకునేవారు. అప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నందువల్ల, వారి మీద ఉన్న వాత్సల్యంతో బాధ్యత గుర్తించి సర్దుకోవడం అలవర్చుకున్నాను. మరో పదేళ్ల గడిచేసరికి ఆయన తీరు అసభ్యకరంగా, అసహ్యంగా మారిపోయింది. తాగి ఇంటికివచ్చి నానా రభస చేస్తారు. భూతులు తిడతారు. ఆయనకు నిద్రవచ్చే వరకు ఏదేదో వాగుతూ ఉంటారు. పిల్లలు పెరిగి పెద్దవారు అయ్యారు. చిన్నప్పుడు భయపడేవారు. ఇప్పుడు ఆయనను పట్టించుకోవడం మానేశారు. మావారి తండ్రి బాగా సంపాదించిపెట్టారు. నెలకు మూడు లక్షలకు పైగా అద్దెలు వస్తాయి. ఊరిలో పొలాలు, మామిడితోటలు ఉన్నాయి. వాటిమీద యేడాదికి ఐదారు లక్షలు వస్తాయి. దీనితో మావారు పనీపాటా లేకుండా తిరిగినా పూటగడుస్తున్నది. సరదాలు తీరుతున్నాయి. అయితే ప్రేమ అనురాగాలు మృగ్యమయ్యాయి. సుఖ సంతోషాలు కరువయ్యాయి. ఈ మధ్యకాలంలో ఆయన తాగి విపరీతంగా ప్రవర్తిస్తున్నారు. నెలక్రితం ఎవరో కారుకు అడ్డం వచ్చాడని, ఆపి కొట్టారు. అతనితో వున్న వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అర్ధరాత్రి వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉండవలసి వచ్చింది. వారం క్రితం హైదరాబాదు వెళ్లారు. పేరున్న స్టార్ హోటల్లో దిగారు. హోటల్లోని బారులో ఊటుగా తాగి తన గది బదులు వేరే గది తాళం తీసే ప్రయత్నం చేశారు. తాను ఒకటే అన్న విషయం మరచిపోయి ఎవరో గదిలో ఉన్నారని భావించి కాలింగ్‌బెల్ నొక్కారు. అంతలోనే తలుపు దబా దబా బాదారు. గదిలో ఉన్నావారు బయటికి వచ్చి భూతులు తిట్టి హోటల్ మేనేజరుకు ఫిర్యాదు చేశారు. అదే హోటల్లో దిగిన మా బంధువు ఒకాయన విషయం తెలిసి సర్ది చెప్పారు. తరువాత ఆయన నాకు ఫోన్‌చేసి, మావారికి డి అడిక్షన్ చికిత్స చేయించమని సలహా ఇచ్చారు. ఇప్పుడు ఆయన వయస్సు 48 యేళ్ళు నాకు 45 ఏళ్ళు. పదిమందికి బుద్ధి చెప్పవలసిన వయసులో ఆయనకు చికిత్స అవసరమా అనిపిస్తోంది. సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు రాదా! అన్న సందిగ్ధం ఏర్పడుతున్నది.

ఇప్పటివరకు ఆయన ప్రవర్తన వల్ల మేము మాత్రమే ఇబ్బంది పడే వాళ్లం. ఇప్పుడు బయట కూడా ఇబ్బందులు ఎదురై పరువు పోతున్నది. నేను కూడా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నాను. ఒక్కోసారి ఎక్కడైనా ఒక అనాధ ఆశ్రమంలో తలదాచుకుందాము అనిపిస్తోంది. అప్పుడప్పుడు ఆత్మహత్య చేసుకుంటే పీడ విరగడవుతుందన్న భావన కలుగుతున్నది. అయితే ఇద్దరు బిడ్డల కోసం బాధలు భరిస్తూ బతుకుసాగిస్తున్నాను. ఈ పరిస్థితులలో మా వారిని మార్చుకోవడానికి మార్గం చెప్పండి.. - ఒక సోదరి



**జవాబు :** అమ్మా, చిరుగు చిన్నదిగా ఉన్నప్పుడే కుట్టాలి అంటారు పెద్దలు. ఏదైనా అంతే రోగం, రుగ్మత, జబ్బు, ప్రవర్తనా లోపం అన్నింటికీ ఈ మాట వర్తిస్తుంది. మొక్కైవంగనిది మానైవంగునా అన్న సామెత కూడా అక్షరాల సరిపోతుంది. వ్యసనం కూడా ఒక మానసిక రుగ్మతే అన్న విషయం గుర్తించాలి. పూర్వం గ్రామాలలో ఒకరో ఇద్దరో తాగుబోతులు ఉండేవారు. అందులోను కూలీ నాలి చేసుకునే వారిలోనే ఇలాంటి అలవాట్లు ఎక్కువగా ఉండేవి. వారు ఒళ్ళు నొప్పుల కోసం, ఇతర కారణాలతో తాగేవారు. ఇప్పుడు జనాభాలో అధిక శాతం పురుషులు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. కొందరు సరదా కోసం, మరికొందరు స్టేటస్ కోసం ఇంకొందరు మానసిక ప్రశాంతత కోసం తాగుబోతులు అవుతున్నారు. మన సమాజంలో ఇంకా మహిళలు ఆ స్థితికి రానందుకు ఒక విధంగా సంతోష పడాలి. ఇప్పుడిప్పుడు కాలేజీ హాస్టళ్లలో ఉన్న కొందరు అమ్మాయిలు, హైసొసైటీ అన్న భ్రమలో ఉన్నకొందరు మహిళలు మందు వేస్తున్నారు. అతి తక్కువ కుటుంబాలలో భార్యాభర్తలు ఇద్దరు కలిసి తాగుతున్నారు. జీవితాన్ని ఉపయుక్తంగా సాగించలేని కొందరు సంతోషం, సరదాల కోసం అంటూ వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. అక్రమ సంపాదనపరులు, అక్రమ వ్యాపారాలు చేసేవారు తాము పతనం అవుతూ తమ చుట్టూ ఉన్నవారిని పతనం చేస్తున్నారు. ఇప్పటి యువతలో కొందరు మద్యం, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సరైన లక్ష్యం లేని వారు మానసిక దృఢత్వం కోల్పోయిన వారే ఎక్కువగా వ్యసనాలకు బానిసలు అవుతుంటారు. మీ వారికి పెద్దలు సంపాదించిన ఆస్తులు బాగా ఉన్నాయి. కూర్చుని తిన్నా తరగనంత సంపద ఉంది. దానిని ఉత్పాదక శక్తిగా మార్చుకునే లక్ష్యం లేక ఖాళీగా తిరగడం అలవర్చుకున్నారు. పనిలేక, పొద్దుపోక తాగడం అలవాటు చేసుకున్నారు. మీరు కూడా మొదట్లో ఆయనను నియంత్రించలేకపోయారు. తరువాత సాధ్యం కాదని వదిలేశారు. ఇప్పుడు ప్రమాదకర స్థాయికి చేరడంతో మేల్కొన్నారు. ఈ దశలో కౌన్సెలింగ్ చేసి మార్చడం ఒక విధంగా కష్టమనే చెప్పాలి. మీ బంధువు చెప్పినట్టు దీనికి డి-అడిక్షన్ చికిత్సే శరణ్యం ఆయనను అనువయించి లేదా బలవంతంగా అయినా సరే ఒప్పించి డి-అడిక్షన్ కేంద్రంలో చేర్పించి చికిత్స చేయించండి. అక్కడే కౌన్సెలింగ్ కూడా చేస్తారు. బాధలను భరించడం కాకుండా పరిష్కరించుకోవాలి అన్నది గమనించి ఆయనకు చికిత్స చేయించండి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, Pratipadu (V), Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534146. Telefax:08818-220791, 225046, RNI No. APTEL/2004/13724, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.